స్థాపితము 923 రిజిస్టరు నెం. ఎ.92

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 258 :: హైదరాబాద్, సోమవారము 2 - 10 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

1015533

### హైదరాబాద్ మీదుగా మధురకు నెహ్రూ ప్రయాణం

హైదరాబాద్, అక్టోబరు 1: భారత ప్రధాని శ్రీ నెహ్రూ మధురలో జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి వెళ్తూ అక్టోబరు 3న బేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగుతారు. ఆయన ప్రయాణంచేసే ప్రత్యేక విమానం నాటిఉదయం 10.0 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరి, 10-55 గంటలకు తిరిగి బయలు దేరుతుంది. ఇదే విమానంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకూడా మధురకు వెళ్తారు.

### జోర్డాన్, టర్కీలతో యు. ఏ. ఆర్. సంబంధాల రద్దు

టిబిలిసీ, అక్టో 1: సిరియాలో ఏర్పడిన మార్పుల (నెహ్రూ) ప్రభుత్వాన్ని గుర్తించనందుకు జోర్డాన్, టర్కీలతో సంబంధాలను ప్రెసిడెంట్ నాసర్ తెగతెంపులు చేసుకున్నట్లు కైరో రేడియో ప్రకటించింది. ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో అనుమతింపబడిన ఒకే రాజకీయ పక్షం నేషనల్ యూనియన్‌ను సిరియాప్రభుత్వం నేడు రద్దుపరచింది. సిరియాలోని ప్రధాననగరం అలెప్పోలో భారీయెత్తున వీధిసమరాలు జరుగుతున్నట్లు కూడా కైరో రేడియో వార్త.

# జాతీయసమైక్యతా మహాసభల్లో 'నైతిక చట్టం' ఏకగ్రీవ మోదం

## విద్య, రాజకీయ పక్షాల ప్రవర్తనలద్వారా లక్ష్య సాధనకు నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టో 1

ప్రధానంగా విద్యద్వారా, రాజకీయపక్షాల ప్రవర్తన నియమావళి ద్వారా దేశంలో జాతీయ సమైక్యతా సాధనకు పూనుకోడానికి ఉద్దేశించబడి 4000 పదాలతోకూడిన ప్రకటనను ఏకగ్రీవంగా ఆమోదించిన విమ్మట యిక్కడ నాల్గు దినాలు సాగిన జాతీయ సమైక్యతా సభలు నేడు ముగిశాయి. ఈ సభల్లో ఆమోదింపబడిన డాక్యుమెంటు మనందరినీ బంధించగల నైతికచట్టం అని సభాధ్యక్షత వహించిన ప్రధాని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు.

ఈ జాతీయ సమైక్యతా సభలలో మనం తీసుకున్న నిర్ణయాలు భారత దేశంపట్ల, భారతీయులపట్ల, చివరకు మన పట్ల మనకు గల విశ్వాసానికి నిదర్శనాలు - ప్రతీకలు అని శ్రీ నెహ్రూ అన్నారు. ఈ సభలో నిర్ణయింపబడిన రాజకీయ పక్షాల ప్రవర్తన నియమావళి ద్రవిడ మున్నేట్ర కజగం, ముస్లింలీగ్ వంటి మతపక్షాలకు కూడా వర్తించేదే అని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సభలనుండి తిరిగి వచ్చి మద్రాసులో అన్నారు. (పై పక్షాలు యీ సభలకు పిలువబడలేదు.)

#### సమైక్యతా పరిశీలక సంఘం పరిశీలించే అంశాలు

నిన్న జాతీయ సమైక్యతా సభలో సమైక్యతా సమస్యల పరిశీలనకు 37 గురు సభ్యులతో ఒక సంఘాన్ని వేస్తూ నిర్ణయింపబడింది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాయోపవేశాలు జరిపేందుకు అవసరమయ్యే నియమావళి, సాధారణ ప్రజలు, విద్యార్థులు, పత్రికలు ఎలా ప్రవర్తించాలో తెలుపగల నియమావళి, వచ్చే ఎన్నికల్లో అనుసరించవలసిన ప్రవర్తన నియమావళి ఇవన్నీ సమైక్యతా పరిశీలకసంఘం పరిశీలనకు నివేదించుతూ నేడు నిర్ణయించబడింది. మైనార్టీల కష్ట నిష్ఠురాల్ని పరిశీలించి పరిష్కరించే యంత్రాంగం ఏర్పాటును కూడా ఆలోచించాలని యీ సంఘం కోరబడింది.

నేడు సమైక్యతా సభలో ఆమోదింపబడిన డాక్యుమెంటు ప్రకారం మతతత్వం, కులతత్వం, ప్రాంతీయ తత్వం, భాషా తత్వాలను ఎదుర్కొంటూ అదుపులో ఉంచేందుకు తీసుకోవలసిన చర్యలు దిగ్భ్రాంతంగా పేర్కొనబడ్డాయి.

#### ప్రధాని నెహ్రూ విశ్వాసం

నేడు ప్రధాని నెహ్రూ అధ్యక్షుని తుది పలుకుల్లో అప్పుడప్పుడు దేశంలో దురదృష్టకర పరిస్థితులు తలెత్తుతున్నప్పటికీ రాజకీయగాంగాని ఇతరత్రాగాని భారత రిపబ్లిక్ సుస్థిరపునాదిని గురించి కించిత్తయినా సందేహించనవసరంలేదని తనకా సుస్థిరత పట్ల పూర్తి విశ్వాసం ఉందనీ ప్రకటించారు.

మత విషయంగా గాని, ప్రాంతీయ భాషా ప్రాతిపదికలపైగాని కొంతవరకు గ్రూపు తత్వాలు కొనసాగవలసి వచ్చినప్పటికీ జాతీయ ప్రయోజనం సమస్య ఎదురైనప్పుడు అవన్నీ తల ఒగ్గవలసినదేనని యీ సభలో అభిప్రాయం స్పష్టపరుపబడింది.

#### జాతీయ సమైక్యతా నిర్వచనం

జాతికి విశ్వాస పాత్రత కలిగి పౌరస్వత్వ సామ్య దృష్టితో ప్రజల హృదయాల్లో ఐక్యత, పటిష్ఠత, కలుపుగోలుతనం అభివృద్ధి కావడానికి విద్యద్వారాను మానసికంగాను జరుగవలసిన పరిణామమే జాతీయ సమైక్యత అని నేడామోదింపబడిన డాక్యుమెంటులో నిర్వచింపబడింది.

## తారాసింగ్ ప్రాయోపవేశ విరమణ

### పిమ్మట కమీషన్ నియమింప బడగలదని హోంశాఖ ప్రకటన

#### నేడే యోగిరాజ్ సూర్యదేవ్ దీక్షా విరమణ

అమృతసర్, అక్టో 1

మాస్టర్ తారాసింగ్ 48 దినాల ప్రాయోపవేశ దీక్షను యీ సాయింత్రం 7 గంటలకు విరమించాడు. ఈరాత్రి 8-15 లకు కేంద్ర హోంశాఖ ఒక ప్రకటనచేస్తూ సిక్కులపట్ల విచక్షణ చూపబడుతున్నదన్న ఆరోపణలు పరిశీలించేందుకు త్వరలో కమీషన్ నియామకం జరుగగలదని వెల్లడించి తారాసింగ్ దీక్షా విరమణపట్ల సంతృప్తి తెలిపింది.

ఢిల్లీలో జరిగిన తుది ప్రయత్నాలు ఫలించి తారాసింగ్ దీక్ష విరమించనున్నట్లు తనకు తెలిసిందని నేడు జాతీయ సమైక్యతా సభలో ప్రకటించిన ప్రధానినెహ్రూ దీక్షావిరమణ అనంతరం హర్షం తెలుపుతూ తారాసింగ్‌కు తంతి పంపారు. రేపు గాంధీ జయంతి సందర్భాన యోగిరాజ్ సూర్యదేవుకూడా దీక్ష విరమిస్తున్నందుకు హర్షిస్తూ మరోతంతి సూర్యదేవుకు అందజేశారు. హోంమంత్రి శ్రీ లాల్‌బహద్దర్‌శాస్త్రి కూడా తారాసింగ్ దీక్ష విరమించినందుకు అభినందనలు తెలుపుతూ ఇది చాలా సంతోషవార్త అని విలేఖరులతో అన్నారు, మధ్యవర్తిత్వం నెరపిన వారినాయన అభినందించారు.

ఇండియా లీగాఫ్ అమెరికా మాజీ అధ్యక్షుడు జె. జె. సింగ్ హర్షం ప్రకటిస్తూ హిందువుల సిక్కుల మధ్య సౌహార్దం పెంపొందడానికి పంజాబుకు వినోబాభావేను ఆహ్వానించాల్సిందిగా సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోఉన్న మాజీపంజాబ్ రివెన్యూ మంత్రి జ్ఞానీజియాల్ సింగ్ కూడా సంతోషం వ్యక్తపరిచారు.

#### తారాసింగ్ ప్రకటన

కుమారై రాజేంద్రకౌర్ కూర్చోడానికి సాయపడగా పాటియాలా మహారాజా, సంత్ ఫతేసింగ్‌లు కలిసి నోటికి తేనె కలిపిన నిమ్మపండ్ల రసం గ్లాసు అందివ్వగా దాన్ని పుచ్చుకొని తారాసింగ్ నేడు దీక్ష విరమించాడు. కొందరు దీక్ష విరమించరాదని బయట అల్లరి చేసినందున యీ దీక్షా విరమణ ఒక అరగంట ఆలస్యమైంది.

మాలిక్ హర్దిత్‌సింగ్, పాటియాలా మహారాజాల హామీపై తాను దీక్ష విరమిస్తున్నాననీ, ఇది సత్యానికి విజయమనీ, ప్రభుత్వం ఏర్పరచే కమిషన్‌ద్వారా న్యాయం కలుగుతుందని ఆశిస్తున్నాననీ, లేకుంటే తిరిగి ఉద్యమానికి ఎప్పుడైనా సిద్ధపడవచ్చుననీ తారాసింగ్ దీక్షా విరమణానంతరము ఒక లిఖిత ప్రకటన చేశాడు.

ఈ ఉదయం ఢిల్లీనుండి సర్దార్ హర్దిత్‌సింగ్ మాలిక్, పాటియాలా మహారాజాలు విమానంలో వచ్చారు. సర్దార్ మాలిక్ వెళ్ళి తారాసింగ్‌తో మంతనాలు జరిపిన వెంటనే అకాలీదళ కార్యవర్గం సమావేశమైంది. ఆ సమావేశంలో దీక్షా విరమణ నిర్ణయం గైకొనబడింది. దీక్షా విరమణ అనంతరం సర్దార్ మాలిక్, పాటియాలా మహారాజాలు బైటికివచ్చి సిక్కుల బహిరంగ సభలో ఉపన్యసించారు.

### గమనిక

నేడు గాంధీ జయంతి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. రేపటి పత్రిక వెలువడదని గమనింప ప్రార్థన.

మేనేజర్
గోలకొండ పత్రిక.

### తెలుగు పత్రికకోసం మంజూరీకి పన్నెండేళ్లు పట్టిన రోజులు

హైదరాబాద్, అక్టో 1

నిజాం రాష్ట్రంలో ఒక తెలుగు పత్రిక ఆవశ్యకతను గుర్తించి దాన్ని ప్రారంభించాలని అప్పట్లో అనుమతి పొందడానికి ప్రస్తుత శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావుకు 12 సంవత్సరాల కాలం పట్టిందట.

నేడు "ఉదయభాను" మాసపత్రికావిష్కరణ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ హనుమంతరావు యీ అంశాన్ని ప్రస్తావించారు. తాను తెలుగు పత్రిక అవసరమన్న అంశాన్ని గుర్తించి ఉత్సాహంతో అందుకు పూనుకోదలచినప్పుడు పెట్టిన దరఖాస్తు నిజాంప్రభుత్వ కాలంలో మంజూరైనప్పటికీ 12 సంవత్సరాలు గడిచి, తాను ఉత్సాహం ఉడిగి రిటైరయ్యే స్థితిలో చేతికి వచ్చినట్లాయన పేర్కొన్నారు. (మా.వి.)

తోటివారితో వివాదం ఏర్పడినప్పుడు హింసాపద్ధతికేమాత్రము పూనుకోనంటూ ప్రతి యువజనుడూ ఒక శపథంపై సంతకం చేయడానికి ప్రయత్నించడం నడపాలన్న సర్వ సేవా సంఘ సూచనను యీ సభవారు ఆహ్వానించారు. జాతీయ గీతాలాపనతో పాఠశాలా కార్యక్రమం ప్రతిరోజూ ప్రారంభింపబడాలని కోరారు. విద్యావిధానం పునర్వ్యవస్థీకరణ, విద్య ద్వారా క్రమశిక్షణ, వహనం, బాధ్యతా పరిగణనలు నేర్పడము జరగాలన్నారు. భాషాల్పసంఖ్యాకులకు తమ మాతృభాషలోనే ప్రాథమిక విద్యావకాశాల కల్పన, మాధ్యమిక విద్యాస్థాయిలో త్రిభాషా సిద్ధాంతం (మాతృభాష, ఇంగ్లీషు, హిందీ) అమలు, పూర్తి జాతీయ భాషగా హిందీ అభివృద్ధి అయ్యేవరకూ ఆంగ్లభాష వాడకంకూడా యీ సభవారు ఆమోదించారు.

#### ప్రధాని నెహ్రూ పాత్ర

ఈసమావేశాలకు అధ్యక్షత వహించిన ప్రధాని శ్రీ నెహ్రూ అపూర్వ పద్ధతిని తన పాత్ర నిర్వహించారు. ఆయన మొదట్లోగాని చివరకుగాని పెద్దఉపన్యాసాలేమీచేయలేదు. సాధారణంగా ఉద్రేకపడే శ్రీ నెహ్రూ ఈ సభల్లోఒక్కసారైనఉద్రేకానికిరాలేదు. పైగా అందరు నాయకులనూ కూడగట్టుకొని చాల ఓర్పుతోత్పూర్వకంగా సభాధ్యక్షతను నిర్వహించారు. శ్రీయుతులు మున్షీ, వి. కె. ఆర్. వి. రావు, సి. డి. దేశముఖ్, ఎ. వి. బాజపేయీ, బిజీ రాజా సింగ్ మున్నగు వారిని ఓర్పుతులతో సందర్భానుసారం మందలించి సభను నిర్వహించారు. ప్రజలందరూ అర్థంచేసుకోగల హిందీ కావాలన్నారాయన.

## ఉస్మానియా మూలనిధి కోసం 3 కోట్ల కేటాయింపు

### తెలంగాణ నిల్వలనుండి మంజూరుచేస్తూ ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 1

ఉస్మానియా యూనివర్సిటీ మూలనిధి నిమిత్తం తెలంగాణ నిబంధనలనుండి 3 కోట్ల రూపాయల్ని కేటాయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించినట్లు నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

ఎగ్జిబిషన్ పెవిలియన్‌లో యీ సాయింత్రం ముఖ్యమంత్రి ఉస్మానియా గ్రాడ్యుయేట్ల సంఘంవారు తలపెట్టిన 10 లక్షల రూపాయల రాఫిల్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ రాఫిళ్ళ నిర్వహణకు తాను వ్యతిరేకినేగాని యీ ప్రత్యేక విషయంలో మాత్రం ఉద్దేశం ఉదాత్తమైనది కాబట్టి పసూలయ్యే ధనం విద్యా ప్రయోజనాలకు వినియోగం కాగలదు కాబట్టి యీ రాఫిల్‌కు అంగీకరించానన్నారు. ఈ రాఫిల్ వసూళ్ళనుండి 5 లక్షలు ఉస్మానియా మూలనిధికి నిర్వాహకులు కేటాయించదలిచినందుకు కూడా ముఖ్యమంత్రి హర్షం వెల్లడించారు. వైస్‌ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి మార్గదర్శకత్వమున ఉస్మానియా యూనివర్సిటీ ప్రగతి సాధింపగలదని ఆయన ఆశించారు.

ఉస్మానియా గ్రాడ్యుయేట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ గోపాలరావు ఎల్లోలే స్వాగతమిచ్చారు. రాఫిల్ ద్వారా 15 లక్షలు వసూలు చేయదలచిన్నట్లు, 5 లక్షలు యూనివర్సిటీ మూలనిధికి మరో 5 లక్షలు యు డబ్ల్యు., సి. ఏ కాలేజీ- పాలిటెక్నిక్‌లకు యివ్వదలచినట్లు శ్రీ ఎల్లోలే తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహిస్తూ వైస్‌ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి యీరోజు ఎగ్జిబిషనులో తమ కృషి ప్రగతిని వివరించేందుకు ఉస్మానియా యూనివర్సిటీ కూడా పాల్గొదలచిందన్నారు.

ముఖ్యమంత్రి తొలి రాఫిల్ టికెట్ పొందారు. శ్రీ ఎస్ తారారామారెడ్డి ధన్యవాదాలర్పించారు.

తమ అమూల్యమైన సేవ చేసేందుకై తగిన పెద్ద మొత్తాలు విధులను సమకూర్చగలరని ఆశిస్తున్నాను.

12 వ టి. బి. చీట్ల అమ్మకం ఉద్యమం విజయవంతం అవుతుందని నేను ఆశిస్తున్నాను".

### టి. బి. సీళ్ళ అమ్మకం ఉద్యమం

#### ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టో 1

అక్టోబర్ 2 న ప్రారంభింపబడుతున్న 12 వ టి. బి. చీట్ల అమ్మకం ఉద్యమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ యీ క్రింది సందేశాన్ని వెలువరించారు:

"ఈ భయంకరమైన వ్యాధి వ్యాప్తిని ఎదుర్కొనడంలో గత సంవత్సరం క్షయ నివారణ సంఘంవారు చేసిన ప్రశంసనీయమైన కృషికి నేనెంతో ఆనందిస్తున్నాను. ఈ కాలంలో యీ సంఘం ఇతర కార్యాలయాలతోబాటు రాష్ట్రంలోని 19 జిల్లాలలోరు. 5.2 లక్షల వ్యయంతో 281 ప్రత్యేక పడకల నేర్పాటు చేసింది. చీట్ల ఉద్యమానికి విశేషమైన విరాళాలు నిచ్చి యీ సంవత్సరం కూడా దీనిని జయప్రదం చేయాలని యీ రాష్ట్ర ప్రజలకు నేను తిరిగి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్కొక్క వ్యక్తి చాలా చిన్న మొత్తాన్ని సహాయంచేస్తేచాలు. యీ ఉద్యమంపట్ల ప్రజలకుగల ఆదరణ, క్షయ నివారణక సంఘంవారు మత క్షయ వైద్యశాలలకు చిరకాలం

## డి. ఏ. విలీనంపై మంత్రి మండలి పరిశీలన

### అక్టోబర్ 14వరకూ ప్రకటన జరిగే అవకాశం లేదని ముఖ్యమంత్రి తెలివిడి

హైదరాబాద్, అక్టో 1

మూలవేతనంతో కరువు భత్యాన్ని కలిపే విషయమైగల ప్రతిపాదనలను అక్టోబరు 14 న మంత్రిమండలి సమావేశంలో పరిశీలిస్తారని తెలుస్తున్నది.

సెప్టెంబరాఖరుకే యీవిషయంలో ప్రభుత్వ ప్రకటన వెలువడుతుందని ఆర్థికమంత్రి యిదివరలో ప్రకటించి ఉన్నారుగాని ఆ ప్రతిపాదనలు మంత్రిమండలి సమావేశం విమ్మటగాని ప్రకటించే అవకాశంలేదని నేడు ముఖ్యమంత్రి విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

రాష్ట్రంలో కాంగ్రెసు అభ్యర్థుల ఎంపిక వ్యవహారంలో 90 శాతం ఏకగ్రీవత లభించిందని మద్రాసులో పి. సి. సి. అధ్యక్షుడు శ్రీపళ్ళంరాజు కావించిన అభిప్రాయ ప్రకటనపట్ల ముఖ్యమంత్రి హర్షంవెల్లడిస్తూ నూటికి నూరుపాళ్ళు ఏకగ్రీవత లభిస్తే మరింత ఆనందిస్తానన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు మంజూరైన ప్రాజెక్టే కాబట్టి దాన్ని సాధించడంలో కష్టమేమీలేదని నేడు ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. జాతీయ సమైక్యతా మహాసభలకు హాజరైన ముఖ్యమంత్రి నేడు ఢిల్లీనుండి తిరిగివచ్చారు.

25 కోట్ల ఖర్చుతో రామచంద్రపురంవద్ద ఏర్పాటుకాగల భారీ విద్యుత్సరికరాల ఫ్యాక్టరీ నిమిత్తం ఆ గ్రామంవద్ద 5 కోట్ల ఖర్చుతో కాలనీలు నివాససౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయని కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు.

## 1960-61లో ప్రపంచ వ్యవసాయోత్పత్తి

### ఒకే ఒక్క శాతం పెరిగిందట

న్యూఢిల్లీ, అక్టో 1

"1960-61లో ప్రపంచ వ్యవసాయోత్పత్తి ఒకే ఒక శాతం పెరిగింది. పలు ప్రాంతాలలో వాతావరణము అనుకూలంగా లేనందున 1961-62 లో అధికోత్పత్తి జరుగగలదనే ఆశ అసలేలేదు."

ఆహారవ్యవసాయసంస్థ 1961 నివేదికలో ప్రపంచ ఆహార పరిస్థితిని వివరిస్తూ పై విధంగా పేర్కొన్నది.

1960-61లో ఆహారోత్పత్తి 1శాతం పెరుగగా జనాభా 1.6 శాతము పెరిగింది. అయినా క్రితము రెండు ఋతువులతో పోల్చిన ఆహారోత్పత్తి మెరుగ్గానే వుంది. తూర్పు దేశాలలో 1960-61 లో 3 శాతము వ్యవసాయ విస్తరణ అదనంగా జరిగిందని దానితో కూడి 1957-58 నుండి యింతవరకు 11 శాతము పెరుగుదల జరిగిందని నివేదికలో వుంది. చైనాలో అననుకూల పరిస్థితులవల్ల 1959 మరియు 60 లో ఉత్పత్తి చాలా దెబ్బతిన్నది: చైనాతప్ప మిగతా తూర్పుదేశాల్లో 1961-62 లో ధాన్యపు పంట తక్కువేనని జనసుముపుటమాత్రం పాకిస్తాన్‌లో 30 శాతం పెరిగిందని పంచదార ఉత్పత్తి పశ్చిమ దేశాలలో కొంత తక్కువే వుటుందని అభివృద్ధిచెందని దేశాల్లో దీని ఉత్పత్తి అధికంగా వుండగలదని అనివేదికలో అభిప్రాయం వెలిబుచ్చబడింది.

## సీలేరు నదీ ప్రాజెక్టు

### నవంబర్ మాసాంతానికి పని ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 1

సీలేరునదిపై డాం కట్టుటకు బాలిమారా, గుంటెవాడలలో యేదిలాభదాయక ప్రదేశమో ఆంధ్ర, ఒరిస్సా సాంకేతిక నిపుణులు, కేంద్ర జల, విద్యుత్తు కమిషన్ ప్రతినిధులు ఒక పక్షం రోజుల్లో పరిశీలించగలరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిచట విలేఖరులతో చెప్పారు.

జాతీయసమైక్యతాసంఘ సమావేశ సందర్భంగా తాను ఢిల్లీలో నున్నపుడు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్‌ను, ప్రణాళికాసంఘ సభ్యులు శ్రీ సి. ఎమ్. త్రివేదిని కలిసి చర్చించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రెండు పార్శ్వాలలో యెచట తక్కువ ఖర్చు, సమయములో నిర్మించుటకు వీలుంటుందో అట్టిచోటే ఎంపిక చేయబడుతుందని ఆయనఅన్నారు.

ఈ సంవత్సరం నవంబర్ మాసాంతమునకు డాంపని ప్రారంభమౌతుందని శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

## అణ్వాయుధ పరీక్షల నిషేధం

### సమితిలో అమెరికా-బ్రిటన్ల ప్రతిపాదన

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబరు 30

"అన్ని రకాల అణ్వాయుధ పరీక్షల" నిషేధానికి "సాధ్యమైనంత త్వరలో" సంధి కుదుర్చుకొనే కృషిని తిరిగి ప్రారంభించటానికి తమతో సహకరించవలసిందిగా బ్రిటన్, అమెరికాలు సోవియట్ యూనియన్‌ని కోరినవి. దీనికి సంబంధించిన ఒక ముసాయిదా తీర్మానాన్ని ఈరెండు దేశాలు సమితి సర్వప్రతినిధి సభలో ప్రతిపాదించినవి.

గురువారం నాడు ప్రతిపాదించబడిన ఈ తీర్మానంలో సోమవారం నాడు ప్రెసిడెంట్ కెన్నెడి జనరల్ అసెంబ్లీలో చేసిన ప్రకటనలోని విషయము నొక్కి వక్కాణించబడింది. సాధారణ పూర్తి నిరాయుధీకరణకు నాందిగా అణ్వాయుధ పరీక్షల నిషేధానికి సంధిచేసుకోవాలని ప్రెసిడెంట్ కేనెడి తమ ప్రసంగంలో చెప్పారు.

"అన్ని రకాల అణు పరీక్షలు ఎక్కడా జరగని విధంగా ఆచరణ సాధ్యమైనతనికి కంట్రోళ్ళతో కూడిన సంధి చేసుకోవటం ఒక్కటే నిరాయుధీకరణకు హేతుబద్ధమైన ప్రారంభం అమెరికా, బ్రిటన్ ప్రతిపాదించిన ఒడంబడిక సమంజసమైనట్టిది. వెంటనే సంతకాలు చేయటానికి అర్హమైనట్టిది. నేటికి మేము ఆ సంధిమీద సంతకాలు చేయటానికి సిద్ధముగా ఉన్నాము" అన్నారు శ్రీ కెనెడి.

"కట్టుదిట్టమయిన అంతర్జాతీయ కంట్రోళ్ళకింద అణ్వాయుధ పరీక్షల నిషేధానికి సంధిజరగాల్సిన తక్షణావశ్యకత"ను జనరల్ అసెంబ్లీ పరిశీలించాలని అమెరికా, బ్రిటన్‌లు గత జులైలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. ఈ వ్యవహారములో అంతకు ముందు 30 మాసాలుగా అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్‌ల మధ్య జెనీవాలో కొనసాగుతున్న సమాలోచనలలో ప్రతిష్టంభన ఏర్పడిన సందర్భములో అమెరికా, బ్రిటన్‌లు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించినవి.

అంతకుముందు సోవియట్ యూనియన్ అంగీకరించిన్న సూత్రాలకు అనుగుణంగానే అమెరికా, బ్రిటన్‌లు రూపొందించిన ముసాయిదా సంధిపై సంతకం చేయటానికి మాస్కో విముఖత చూపింది.

ఇప్పుడు జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానంలో "ఇటీవల అణ్వాయుధ పరీక్షలు పునఃప్రారంభించబడినందుకు" అమెరికా-బ్రిటన్ ప్రతిపాదనను నిరాకరించినందుకు విచారం వెల్లడిస్తూ "వాతావరణంలో ఇకముందు అణుపరీక్షలను జరుపరాదు" అని కోరటమైంది.

"అన్ని రాజ్యాలకు విశ్వాసంగల కట్టుదిట్టమయిన నిష్పాక్షికమైన పర్యవేక్షక వ్యవస్థ క్రింద మాత్రమే అన్నిరకాల అణ్వాయుధ పరీక్షల శాశ్వత విరమణకు హామీ ఉంటుంది" అని కూడా ఈ తీర్మానంలో గుర్తించబడింది.

ఈ తీర్మానం ప్రకారం ఈ మూడు దేశాలు "తమ రాయబారాలలో సాధించిన అభివృద్ధిని గురించి" 1962 మార్చినాటికల్లా సమితి నిరాయుధీకరణ కమిషన్‌కు నివేదించింది,

ఈముసాయిదాసంధిపై ఈమూడు రాజ్యాలు సంతకాలు చేసిన తర్వాత "దీన్ని ధృవపరచడానికి లేక దీనికి కట్టుబడి ఉండడానికి" అన్ని రాజ్యాలకు విజ్ఞప్తి చేయటం జరుగుతుంది.

## పచ్చే మార్చిలో కెన్నెడీ పాక్ పర్యటన

కరాచీ, అక్టో 1

గత జూన్‌లో పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వాషింగ్టన్ వెళ్ళినప్పుడు అందజేసిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ భార్యా సమేతంగా 1962 మార్చిలో పాకిస్తాన్ పర్యటనకు రానున్నట్లు తెలుస్తున్నది.

## 'జనగణమన' ఎలా జాతీయగీతమైంది?

న్యూఢిల్లీ, అక్టో 1

భారత జాతీయ గీతంగా "జనగణమన "ఎలాఎన్నబడింది నేడు జాతీయసమైక్యతాసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు. జాతీయగీతంవ్రాయాల్సిందిగా విశ్వకవిని తానుకోరినట్లు కాని ఆయన కొన్ని నెలల్లో మృతి చెందినట్లు నెహ్రూ అన్నారు. 1948 లో శ్రీమతి విజయలక్ష్మి నాయకత్వాన అనధికార ప్రతినిధి వర్గం ఐక్యరాజ్యసమితి వెళ్ళగా అక్కడ విందు జరిగి హోటల్ ఆర్కెస్ట్రావారు భారతజాతీయగీతం పాడతామన్నారట. అప్పుడు ఏమీ తోచక తనవద్దఉన్న "జనగణమన" రికార్డును శ్రీమతి విజయలక్ష్మి ఇవ్వగా దాని ఫలితమాయించి వాళ్ళు మెప్పుకున్నారు. తర్వాత బి. బి. సి. ద్వారా దాని ట్యూను నిర్ధారించబడింది. రాజ్యాంగపరిషత్తు ఆపిమ్మట ఆమోదించింది.

### బస్సు ప్రమాదంలో ఒకరి మృతి

సిమ్లా, సెప్టెంబర్ 30

ఇక్కడికి 25 మైళ్ళ దూరంలోగల బారోగ్ వద్ద ఒక ప్రయివేటు బస్సు ప్రమాదానికి లోనవడంవల్ల ఒకరు చనిపోయారు, నల్గురు గాయపడ్డారు.

# విజ్ఞాన యుగానికి, గాంధీజం అన్వయిస్తుందా?

గత సెప్టెంబర్ 11 వ తేదీ వినోబా జయంతి. అక్టోబరు 2 వ తేదీ గాంధీ జయంతి. ఈ మధ్య దినాలను సర్వోదయ పక్షమంటారు. గాంధీ వినోబాలను సంస్మరించుకుంటూ దేశ వ్యాపకంగా సభలు జరుగుతున్నాయి. చంద్రమండలానికి ఆవలగా పోతూన్న విజ్ఞాన శాస్త్ర వికాస పథంలో బీజగణ్య క్రమంలో జీవన వ్యాపకమవుతున్న సాంకేతిక శాస్త్ర ప్రచార సందర్భాన, గోమయ సంస్కృతిని సమర్థిస్తున్న దరఖా శాస్త్రము ప్రబోధిస్తూన్న గాంధీజీ సిద్ధాంతాలు ఎలా అన్వయిస్తాయి? అనే ప్రశ్న ఎంతమందినో పీడించక పోనడంలేదు. ఈ ప్రశ్నకు సమాధానము ఆలోచించవలసిన అవసరము యీ సందర్భములో ఎంతైనా ఉన్నది.

అసలు గాంధీజీమే ఒక విజ్ఞానమనే విషయం ముందు పాఠకులు తాము గుర్తులో ఉంచుకోవాలి. ప్రయోగమునుంచే విజ్ఞానము రూపొందుతుంది. అందుకే గాంధీగారు తమ ఆత్మకథకు "సత్య మార్గములో నేను చేసిన ప్రయోగములు"-అని నామకరణంచేసి ఉన్నారు. శాస్త్ర పరిశోధనలో ఇంతే అని హద్దు ఉండదు. ప్రయోగము చేసినకొలదీ క్రొత్త సత్యాలు బయలుదేరుతాయి. ఈ విధంగా శాస్త్రవేత్తల చరంచరతోటి శాస్త్రీయ విజ్ఞానం వికసిస్తూ పోయింది. గాంధీజీ తను చెప్పిన సిద్ధాంతాలు కూడా ఇలానే క్రొత్త సత్యాలతో వికసించాలన్నారు.

"సత్య విషయంగా నేను చేసిన ప్రయోగాలు ఇంతేనని గిరిగీచి చెప్పజాలను. ఒక శాస్త్రవేత్త తాను అత్యంత, ప్రత్యగ్ర జాగ్రత్త బుద్ధితో పరిశోధించి సత్యాలను సందర్శించినట్లు నేను యీ సత్యాలను సందర్శించానని తాను దర్శించిన సత్యము ఇంతవరకే నని శాస్త్రవేత్త ఎన్నటికీ తేల్చి చెప్పబోడు. దర్శించిన సత్యాన్ని తటస్థ బుద్ధితో వెల్లడించడమే అతను తన కర్తవ్యంగా భావించుకుంటాడు. అందుచేత నేను కూడా నిర్ణయాలను ఇంతవరకేనని తేల్చి చెప్పజాలను. ఏ విషయమైనా సత్యమై ఉన్నప్పుడు వెంటనే దాన్ని స్వీకరించడము అలా కానప్పుడు వదలిపెట్టడము నా జీవితములో నేను చేస్తూ వచ్చాను"

అందుచేత గాంధీ పథమంటే దేశాల పరిస్థితులలో సత్యమును గీటురాయిగా పెట్టుకొని చేసే జీవిత ప్రయోగమని అది పరివర్తన పరివర్గన స్వభావము గలదని ఇక్కడ మనము గ్రహించగలుగుతున్నాము. తన వెనుక సిద్ధాంతముపట్ల అంధానుకరణ జరగరాదని "గాంధీజమంటూ ఒక మార్గ మేదీలేదు నా, వెనుక నేను ఒక సంప్రదాయము వదలాలని లేదు-అని ఆయన చెప్పనేచెప్పి ఉన్నారు. కనుక గాంధేయము ఒక సహేతుకమైనదని, శాస్త్రీయ దృక్పథముతో కూడి ఉన్నదని ఇక్కడ మనము బాగ తెలుసుకోగలుగుతూన్నాము.

యంత్రాలకు గాంధీజీ వ్యతిరేక మనే అపవాదము మరొకటి ప్రజలలో వ్యాపించి ఉంది. ఈ ప్రశ్నకు గాంధీజీ స్వయంగా సమాధానం చెబుతూ, శరీరమే ఒక సున్నితమైన యంత్రమై ఉండినప్పుడు యంత్రాలకు నేనెలా వ్యతిరేకిని కాగలను? చరఖా కూడా ఒక యంత్రమే గదా? ఒక చిన్న పట్కారు ఒక యంత్రమే అవుతుంది. యంత్రాలనైపు పిచ్చెత్తినట్లుగా మూఢులై పోడానికి వ్యతిరేకిస్తాను గాని అసలు యంత్రాలను నేను వ్యతిరేకినిగాను. శ్రమనుంచి తప్పించే యంత్రాలనైపు ప్రజానీకము ఊరికే పరుగెత్తి పోతోంది. శ్రమనుంచి తప్పుకోటలున్నారు. వేలకొలది పనిలేక రోడ్లవెంబడి తిరుగుతున్నారు. శ్రమను, సమయాన్ని నేనూ మిగిలించాలనుకుంటున్నాను. కాని ఇది ప్రత్యేకమైన మానవ వర్గానికే పరిమితమై పోకుండా అందరికీ సమానంగా అందుబాటులోకి రావాలి, ధనము కూడా చాలా కూడబెట్టవలసి ఉంది. కాని ఏ ఒకరితో కాకుండా సమష్టికై ఉండాలి...ఏమిచేసినా అందులో మానహితముండాలి. మానవునియొక్క అంగ ప్రత్యంగాలు కూడా పనిలేక తుప్పుబట్టి పనికిమాలి పోరాదు-గాంధీ.

ధ్వనికంటె వేగము సాధ్యమయితే ఇంకా వేగంలో వెళ్లగలిగిన విమానం మనము తయారు చేసుకోవాలని ఆ విమానంలోనే చరఖా పడకటానికి అవకాశముగూడ కల్పించబడి ఉండాలని, విజ్ఞానానికి తాము వ్యతిరేకము కాదని శాస్త్ర జ్ఞానాన్ని తాము ఆహ్వానిస్తున్నామని విజ్ఞానము స్వయముగా ఒక గ్రుడ్డి ఆయుధమని, ఆత్మజ్ఞానము దానికి దారిచూపాలని, లేకపోతే మానవుని అది హతమారుస్తుందని వినోబాజీ ప్రజా సమక్షంలో ప్రవచిస్తూనే ఉన్నారు.

మతాలకు, రాజకీయాలకు అది కాలము కాదు, వేదాంతము విజ్ఞానము ప్రాముఖ్యానికి రావాలని వినోబాలో ఎలుగెత్తి పలుకుతూన్న యుగవాణిని తీసుకెళ్ళి శ్రీ నెహ్రూ విదేశాలలో వినిపిస్తూ ఉన్నారు.

అన్ని విషయాలలో మానవ మాత్రుని హితము గాంధీజీ ప్రధాన లక్ష్యమైఉంటుంది. బాహ్య ప్రకృతిని అంతటా సాధించగలిగినట్లే అంతః ప్రకృతిని కూడ మనము అదుపులో తేవాలి. ఈ రెండూ మానవునికి హితముగా పరిణమిస్తాయి. అహితముగా కూడాను పరిణమిస్తూ వుంటాయి. బాహ్య ప్రకృతి జయించడ మతి సులభమైన పని అంతః ప్రకృతి విజయమతి కష్ట సాధ్యము. గాంధీజీ రెండవ దాన్ని గట్టిగా సాధించాలంటారు అప్పుడే మానవునికి పరిపూర్ణ విజయమని, ఆనాడే మానవుడు స్వతంత్రుడవుతాడని గాంధీజీ ప్రబోధాలు మనకు చెబుతున్నాయి.

— శ్రీ జె. మునిస్వామి

# మహాత్ముని దివ్యస్మృతి

శ్రీ వీరభద్రశర్మ

కటిక వస్తుల నెన్నియో గడపి గడపి
జయిలు శిక్షల కాలంబు జరిపి జరిపి
ఆశయముఁ జేరతపమెంతో జేసజేసి
ఇనువగుండెల నీరు కార్పించినావు.

భారతావని మంత్రంబు బారదనుచు
మూటముల్లెల సవరించి బాటదీసి
మోసికొన్నారు చేతుల నాసకొలఁది
"ఇల్లుగాలఁగ వాసంబు లీడ్చినట్లు"

నీదునుపకార మిభూమి బాదుకొనుచు
తరతరంబున తామర తంపరముగ
అల్లుకొని భావి సంతాన మనవరతము
చేతులెత్తుచు నిను ప్రొక్కఁజేసినావు.

అమర జీవిక ఫలమున కాశయంబొ
భావి భరతోర్వి కల్యాణ భాజనంబొ
నీ తపః ఫల నువినీల నీరదంబు
అమృతబిందువుల్ వర్షింపనాత్మలలరె.

చటులమౌ శాంత విప్లవ సాగరమున
పెనుతుఫానులు హోరనివీచుచుండ
నావికుఁడవేచు చుక్కాని నడపి నీవు
తీరమును జేర్చగల్గిన తెరువరివిలె!

మునుపు భారత సంగ్రామమునను చక్రి
తాను మాత్రమె యాయుధధారిగాఁడు
అందు ఘనతేమి!యది వింత గాదటంచు
ఎల్లర నిరాయుధుల నిమ్మడెన్ని తేమొ!

పొట్టమసిఁ జేసి జిట్టెఁడు బట్టలేక
నైతికార్థిక దారిద్ర్య భీతిఁ జిక్కి
తారసిలు బిడ్డలను జూచి భారతాంబ
కార్చు కన్నీరు నీమది మార్చెనేమొ!

తర తరాలుగ నస్పృశ్య దాస్య నీచ
బంధములజిక్కి మానవత్వంబు మఱచి
ప్రకృతివగబూనెనోయని పలువరించు
వారి కన్నీరు మార్చెనో దారినిన్న!

కాపురక్తపుఁ గూటిచేగండ బెంచు
ధనిక శక్తులు నిరతంబు దాడిజేసి
కొట్టు తమపట్టఁ జేఁబట్టి బిట్టువగచు
వారి కన్నీరు మార్చెనో దారినిన్న!

జాతి మత వాదమను సన్ని పాతరోగ
మంటి వికృతపుఁ జేష్టల నంటరాని
వారిగాఁజేసె దైవమా ఘోరమనుచు
కార్చు కన్నీరు నీకు మార్గమ్ముజూపె!

పాలబుగ్గల మిస మిస జాలువారు
కన్నెలను నాటవస్తువుగాగఁ జూడ
విధవ తన జీవితాంతంబు విధిని గూర్చి
కార్చు కన్నీరు నీమది కలకబెట్టె!

త్రాగుబోతు యొకండు తైతక్కలాడి
కండ్లు తలకెక్కి తనయాలి కటికవస్తు
జూడకయె తాళిదెమ్మను పీడకేడ్చు
కాంత కన్నీరు నీమది కలచెనేమొ!

వ్యధితమానవ హృద్గత వ్యాప్త దుఃఖ
జనిత బాష్పాగ్ని దిశలంటుకొనుటజూచి
సవ్యసాచిత్వము వహించి చక్కజేయు
సాధనమదేమొ పశమైన సరణియేమొ!

దేశదేశంబులకు భారతీయ కీర్తి
చిన్ని జాబిల్లి వెన్నెలల్ జెలఁగినింప
గాఢ తిమిరాంధ విచ్ఛిత్తి గలుగు కతన
వెల్లివిరిసెను జీనాబ్ధి వీచులెన్నొ.

# నేడే గాంధీజీ జయంతి:

# మహాత్ముని ఆశలు : ఆశయాలు

## శ్రీ శివశంకర స్వామితో గోష్ఠి

భారతదేశానికి సిద్ధించిన స్వాతంత్ర్యము ఎందరో త్యాగమూర్తుల నిరంతరకృషి ఫలితముగా తమ సర్వస్వమును స్వాతంత్ర్య సముపార్జన కొరకు ధారవోసిన అగ్రగణ్యులలో మహాత్మునికి అగ్రతాంబూలం లభించినది. ఆయన జయంత్యుత్సవము నేడే.

కవిసార్వభౌమ, మహోపాధ్యాయ, సాహిత్యాచార్య, సాహిత్య సమ్రాట్, కవీంద్ర — ఇత్యాది బిరుదాంకితులై, సరస్వతీనిలయమైన సాహితీ సమితి అధ్యక్ష స్థానము నలంకరించి, సాహిత్య అకాడమీ సమాలోచకవర్గ సభ్యులైన శ్రీ శివశంకర స్వాములవారు సాహితీ క్షేత్రమునే గాదు, రాజకీయ రంగమునకూడ అగ్రగణ్యులు. గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి పదవి సమర్థముగ నిర్వహించి, తమ దేశభక్తి, కాంగ్రెసుపట్ల అభిమానమును నిరూపించుకొనిన శ్రీ శివశంకర స్వాములవారు మహాత్ముని అనుచరులలో నొకరు. పలుమారులు సత్యాగ్రహములలో పాల్గొని శ్రీకృష్ణ జన్మస్థానము నలంకరించిన వారు.

గాంధీజీ జయంతి సందర్భములో గాంధీజీకి అతి సన్నిహితులైన శ్రీ శివశంకర స్వాములవారితో, మా ప్రతినిధి శ్రీ వాశిరాజు ప్రకాశం జరిపిన గోష్ఠి. ప్రశ్నలు—జవాబుల రూపంలో మా పాఠకులకు అందజేస్తున్నాం.

— సంపాదకుడు

### గాంధీజీ సిద్ధాంతాలు :

మా ప్రతినిధి ప్రశ్న:- గాంధీజికి మీరు సన్నిహితులా?

శ్రీ స్వామివారి జవాబు:- కేవలము సన్నిహితుడనేగాను.

ప్రశ్న: గాంధీజీకి నేటి ప్రపంచంలో గల స్థానమెట్టిది?

జవాబు మన దేశములలో కంటె యితర దేశములలో ఆయన సిద్ధాంతాలకు ఎక్కువ వ్యాప్తి వున్నట్లు వింటున్నాను.

ప్ర: మన దేశంలో ఆయన సిద్ధాంతాలు ఎక్కువ వ్యాప్తి కాకపోవటానికి చెప్పదగిన కారణములేమైనా వున్నాయా?

జ: ఆయన సిద్ధాంతాలు నిత్యకృత్యానికి వనికివచ్చేవి కావు. సామాన్య గృహస్థులకు కూడా ఉపయోగించేవి కావు. వ్యక్తికిగాని, జాతికిగాని ధర్మ గ్లాని వచ్చినపుడు తాత్కాలికముగా ప్రయోజన కారులు అవుతాయి.

ప్ర: ఆయన ఆశించిన భారత దేశం యీనాడు లభించినదా?

జ: లేదు. ఆయన ఆశించినట్టు వుండటానికి కూడా వీలు లేదు. సామాన్య మానవ స్వభావాన్ని బట్టి అలా జరుగదు.

ప్ర: భారతీయ సంప్రదాయానికి, ఆయనసిద్ధాంతాలకు ఏమిటి సంబంధం?

జ: రెండింటికి కొంత వున్నది; కొంత లేదు. కొంత దగ్గర; కొంత దూరము.

ప్ర; భారతీయ సంప్రదాయము ఆయన సిద్ధాంతాలకు కేవలము విరుద్ధమంటారా?

జ: మహాత్మాజీ కొంత జైనము, కొంత సనాతనము, కొంత క్రైస్తవము, కొద్దిగా యిస్లాము, కొద్దిగా స్వమతము సమ్మేళనముచేసి ఆయన సిద్ధాంతాలను రూపొందించినట్లు కనబడుచున్నది. అందువలన కొన్నికొన్ని భిన్నమార్గములు గోచరిస్తవి.

ప్ర: భవిష్యత్తులో ఆయన సిద్ధాంతాలు ఆచరణలోకి వస్తవా?

జ; మధ్యమధ్య ఆయనను జ్ఞాపకం చేసికొంటూ, భారత దేశం తక్కిన ప్రపంచంతో జాతీ నడుస్తుంది.

ప్ర: ఆయన సిద్ధాంతాల వలన భారత దేశానికి ఎలాంటి ప్రయోజనం వచ్చింది?

జ: ప్రథమంగా ధైర్యము అందరికీ ఎక్కువగా వ్యాపించింది. జీవితములో సారళ్యము (తేమాన్దారీ) హెచ్చింది దర్జాడాబుల విషయంలో వున్న భ్రమలు చాలవరకు తగ్గినవి. రాజకీయములను కూడ ధార్మిక దృష్టిలో చూడవలయునను ఆశయం కలిగింది. సాటి మానవులను సాను భూతితో చూడటం సంభవించింది.

ప్ర: ఆయన బ్రతికివున్న రోజులలో భారతావనికి ఆసిద్ధాంతాల అవసరము యేమైనా వున్నదా?

జ; వున్నట్టే కనపడుతుంది. అందుచేతనే కొద్ది మందిని మినహాయిస్తే దేశప్రజ విశేషంగా ఆయన వాక్కులు



శ్రద్ధతో ఆలకించింది. కొంత మంది ఆయన చెప్పినట్లు కూడా చేశారు.

### 'అహింస' లో అంత రార్థము

ప్ర: అహింసా సిద్ధాంతము అడుగడుక్కీ ఆయన ఘోషిస్తూ వుండటానికి ప్రత్యేకమైన కారణమేమైనా వున్నదా?

జ: వున్నాయి. ఆయన జైనుడు కావటం; స్వభావంలోనే దయ వుండటం; హింసవలన హింస హెచ్చుతుందే గాని, తగ్గదనే భావం; ఆంగ్లేయ ప్రభుత్వాన్ని ప్రతిఘటించటానికి అనువుగా వుండటం మొదలైనవి పేర్కొనదగిన కారణాలు.

ప్ర: అహింసా సిద్ధాంతము-గాంధీజీతో బాటు మీరు కూడా సంపూర్ణముగా అంగీకరిస్తారా?

జ: అందులకు నా మనసు ఒప్పుకోదు అహింస అనేది కారుణ్యములో అంతర్భావము. ప్రతిదానికీ దానిని అనులు పరచటంవలన వ్యక్తికీ, సంఘానికీ ప్రయోజనం వుండదు.

ప్ర: అంత మాత్రాన అహింసా సిద్ధాంతము ఆచరణ యోగ్యం కాదంటారా?

జ: కాదనేచెప్పవలసివస్తుంది. సనాతన ధర్మములో దయ చూపించవలసిన ఘట్టాలు చాలా వున్నవి. కాని దుష్ట శిక్షణ శిష్ట రక్షణకూడా చాలా అవసరం. అలా లేకపోతే జాతికి చాలా హాని కలుగుతుంది.

ప్ర; అహింసా వాదులందరూ జీవితంలోని సమస్యలంటూ ఆ సిద్ధాంతములో పరిష్కరించ గలరని మీ భావమా?

జ; చేయలేరు. కొంతవరకు కొన్ని సందర్భములలో వారికి విజయము కలుగవచ్చును. స్వయముగా వారు అధ్యాత్మ మార్గములో కొంతవరకు వుత్తీర్ణులు కావచ్చును.

ప్ర: గాంధీజీ, తమ అహింసా సిద్ధాంతమువలన యేవిధమైన ప్రయోజనం ఆశించారు.

జ: జగత్తు యావత్తూ మారిపోయి ధర్మనిష్ఠ అవలంభిస్తుందనీ, లోకంలో రామ రాజ్యం ప్రతిష్ఠాపితం అవుతుందని మానవులు స్నేహ, సుఖ శాంతులతో వుంటారని మహాత్ముడు ఆశించినట్లు తోస్తున్నది.

ప్ర: అహింసా విషయంతో ఆయన అప్పుడప్పుడు మార్పులుగా చెపుతుండేవారు. ఆ ప్రక్రియ సిద్ధాంతానికి అనుగుణమేనా?

జ: "అహింస" అనునది ఒక సిద్ధాంతముగా నాకునచ్చదు. ఆయన కొన్ని విరుద్ధ విషయాలుచెప్పి వాటినికూడా అహింస అని అంటుండేవారు. ఏదో సిద్ధాంతాన్ని పట్టుకొని వుండటంవలన ఆ విధమైన అవ్యాప్తి, అతివ్యాప్తి, అసంగతి వస్తూంటవి.

ప్ర: అయితే మీకు అహింసా వాదము నచ్చినట్టు కనపడదే!

జ: చిన్నప్పటి నుండి ఒకరిని నొప్పించాలని గాని బాధించాలని గాని నా మనసులో లేదు. ఏదో ప్రమాదంవలన అటువంటి పనులుచేస్తే వెంటనే పశ్చాత్తాపం కలుగుతూంటుంది. క్రిమి కీటకాదులను చంపను. నా కావ్యాలలో యింత వరకు ఎక్కడా యుద్ధం వర్ణించలేదు. విద్యాంసులలో, కవులలో నా సమక్షములో ఏదైనా కలహాంకురము యేర్పడితే వారిని సర్దేందుకు ప్రయత్నించే వాడిని. అయితే సంఘము ఈ స్థితిలో నున్నప్పుడు దుష్ట శిక్షణ చెయ్యక తప్పదు. అయితే కొంత మార్దవంతో మంచి మాటలతో శిక్ష జరుపవలసి వుంటుందనే నా నమ్మకం.

ప్ర: గాంధీజీ అహింసా సూత్రం. నూటికి నూరు పాళ్ళు ఆచరణలోకి వస్తే ఎలావుంటుంది?

జ: అలాఎప్పటికీ జరగదు. ఒకవేళ జరిగితే యిది మర్త్యలోకం కాకుండా పోతుంది.

ప్ర: గాంధీజీ అహింసా సూత్రం ప్రపంచ రాజకీయాలతో యేదైనా మార్పు తెచ్చిందా?

జ: కొందరు మాట మాత్రానికే అనటం గాని, ఆచరణలో పెట్టలేదు; పెట్టలేరు.

ప్ర: ఆయన బోధించే ధర్మసూత్రములువ్యక్తికా, జాతికా, సంఘానికా?

జ: మహాత్ముడే తాత్పర్యము అందరికీ అనే; కాని వుత్తీర్ణులు కాదలచుకొన్న వ్యక్తులకు మాత్రం అవి బాగా వుపకరిస్తవి.

### మహాద్భుతములైన దిన చర్యలు

ప్ర: ఆయన రాజూ చేయు పనులన్నీ మహాద్భుతములన్ని లోకులంటున్నారు. మరి మీరేమంటారు?

జ; లోకుల పలుకులు విన్నాను. కాని నాకు అద్భుతచర్యల మీద ఆదరము తక్కువ. ఆయన ప్రణాళికా ప్రకారము పనులు చేసేవారు. స్థితిగతులనుపట్టి కొన్ని సమన్వయలు పరిష్కరించే వారు. జన సామాన్యానికి అవి అద్భుతములుగా కనపడవచ్చును.

ప్ర: ఆయన చేసే పనులన్నీ ప్రజా దృష్టిలో యుక్తమైనవనే అంటారా?

జ: కొంత మందికి యుక్తముగ, మరి కొందరికి అయుక్తముగ తోచవచ్చును. మహాపురుషులు తమ దృష్ట్యా ధర్మ సంస్థాపనకొరకు కొన్ని వింత పనులుకూడా చేసినట్లు గ్రంథాలలో చూస్తున్నాము, లోకంలో వింటున్నాము.

ప్ర; అయితే మహాపురుషు లందరూ లోపరహితులని మీతాత్పర్యమా?

జ: అలాఅనటంలేదు. వారిదృష్ట్యా అని యుక్తముగా నున్నను, లోకానికి కొంత విరుద్ధముగ, కొంత వింతగ గోచరించిన చర్యలు మహాపురుషుల జీవితములో కనపడుతూనే వున్నవి.

ప్ర: ఆయన దినచర్యలలో ఏదైనా విశిష్టత వున్నదా?

జ: విశేషమేమీ కనపడదు. అయితే క్రమబద్ధముగా వుండటం, ఉదయ సాయంకాలములలో సంకీర్తన సభలు జరపటం వుత్తమమని అనిపిస్తుంది. అన్నీ తానేచేస్తున్నానని అనుకోవటం కన్న, భగవత్కటాక్షంవలన చేస్తున్నానని గాని, జరుగుతున్నవని గాని అనుకోవటంలో సారస్యం వున్నది.

### లలిత కళలలో గాంధీజీ

ప్ర: సంగీత, సాహిత్య, శిల్పాదుల విషయమై ఆయన అభిప్రాయములు మీకు అంగీకృతములా?

జ: కావు. లోకాన్ని బాగుచేయటం కోసమై ఆదుర్దాలో వున్న మహాత్మాజీకి లలిత కళలలో వున్న స్వారస్యాన్ని విస్పష్టం చేయటానికి అవకాశంలేక పోయింది. ఆయన జీవిత సిద్ధాంతములు కేవలము సాధువులకు, సాధకులకు స్టాయిస్ (విరక్తుల) కు వుపకరిస్తవి.

ప్ర: ఆయన జాతి అభిమానములు కలవారుకదా! విదేశీయులను గురించి ఆయన అభిప్రాయ సముదాయము యుక్తమైనవా?

జ: జాతీయాభిమానము వుండటం సహజము, న్యాయము. అన్యులను ద్వేషించటం ధర్మంకాదు. జగత్కుటుంబి అయిన మహాత్మాజీకి ఎవరి మీదా ద్వేషము లేకపోవుట న్యాయము. ఆ అభిప్రాయము నాకు చాలా సంతోషకరమైనది.

ప్ర: ఆయనలో దైవీ శక్తి గోచరిస్తుందా?

జ: తప్పకుండా గోచరిస్తుంది.

ప్ర: ఆయన దేముడేనని పలువురు భావిస్తుంటారు. అందుపై మీ అభిప్రాయము-?

జ: మానవులు దేములని నేనంగీకరించను. పార్థివ శరీరమున్నంతవరకు మానవుడుమానవుడే. భగవత్తత్వాన్ని గూర్చి బహుకాలము యోచించిన మీదట యిది నా విశ్వాసము. కొంత మంది దైవాంశ సంభూతులు పుంటారు. కాని సంపూర్ణముగా దైవములు కారు. అవతార వాదము నా కంగీకారము. మహాపురుషులు జన్మిస్తారని నమ్ముతా. మహాత్మా గాంధీ మహా పురుషుడు. మహా మాన్యుడు—అంతే.

-శ్రీ వాశిరాజు ప్రకాశం

# అక్టోబరు నెలకు రైతులకు సూచనలు

అక్టోబరు నెల వెనుకటి వానకారు. ఈకారులో పలుచోట్ల తూర్పు వానలు ఆరంభించి ముగుస్తాయి. నడివానకారు కంటె నడిమి తగ్గుతుంది. తూర్పు జిల్లాలు ముందుగా కురిసే దక్షిణజిల్లాలలో ఇరిముఖ్యమైన నేర్యకాలము.

### పైర్లకు ఉత్తర కృషి

పైర్లకు ఉత్తర కృషి ముఖ్యము. ఇట్టికృషికి వీలుగా వుంటకే పైర్లను చాళ్ళుగా విత్తండని రైతులకు చెప్పడం జరుగుతున్నది. చాళ్ళమధ్య ఉత్తర కృషివల్ల కలుపుమొక్కలు పోతాయి, నేల క్రిందికి పైకి కుళ్ళగింప బడుతుంది. పైరు లవేళ్ళు చైతన్యం పొందుతవి. నేల కదల బారి పైరుచక్కగా ఎదుగుతుంది. ఉత్తర కృషికి ఆంధ్ర రైతులు ఉపయోగించేదంతె పశస్థమైనది. హెచ్. యం. గుంటకల్లు, జూనియర్ హో, జపాన్ రోటరి ఇంటర్ కల్టివేటర్ ఆధునిక సాధనాలు.

### వరి వెన్ను తెగుళ్ళు

సామాన్యంగా సారువా చేలు వెన్ను వేసే కాలంలో పీకపురుగు లేదా ఊచ తిను పురుగు కాండమును విస్తారంగా తొలుస్తుంది. పైకివచ్చే వెన్నులు ఎండిపోతాయి. దీనినే వెలి వెన్ను లేక తెల్లవెన్ను అంటారు. ఈ పురుగు ఎండ వేడిమికే నశించిపోతుంది. దీనికి గట్లపై అక్కడక్కడ లేకు పళ్ళెములు పెట్టి వాటిమధ్య ఇటుకలు పెట్టి, వాటిపై దీపాముంచి పళ్ళెములలో కిరసనాయిలు కలిపిన నీరుపోస్తే పురుగులు అనీటిలో పడి నశిస్తాయి.

ముచికతెగులు పట్టిన వరి ఆకులపై గోధుమరంగు మచ్చలు పుడతాయి. ఈ మచ్చలు వెన్ను ముచికపద్ద పుడితే వెన్నులోని గింజలు ముదరక కొన్ని పొల్లయి పోతాయి. దీనికి బోర్డోమిశ్రమం కొంతవరకు పనిచేస్తుంది. ఈతెగులు వచ్చే పొలాలకు నత్రజని ఎరువులు మంచివికావు.

కండెతెలుగు పట్టిన వరిమొక్కలలో వెన్ను పైకి వచ్చేప్పుడు రెల్లులు విడిపోక అతికింప బడినట్లు నల్లని కండెలు ఏర్పడి వాలిపోక నిలువుగా వుంటవి. అట్టి వెన్నులలో పనికొచ్చే గింజలుండవు. వాటినికాల్చివేయడమేఉత్తమం.

### ప్రత్తిపైరు

ప్రత్తి విత్తనాలను చల్లేముందు వాటిని అగ్రోసాన్‌తో బాగా కలిపితే నల్లకొమ్మ తెగులును నివారించవచ్చు. ఈ తెగులు విత్తనాల వల్లనే సంక్రమిస్తుంది. మొదట బీజదళములపై చిన్నమచ్చలు బయలుదేరి ఆకులకు కూడా వ్యాపిస్తవి. ఆకులనుంచి రసి కారుతుంది. చివరకు చాలా ఆకులు రాలి, పంట దిగుబడి తగ్గుతుంది. సంస్కరించిన విత్తనాలను ఆవుపేడలో గాని లేదా ఎర్రమన్ను పొడితోగాని, కలిపి సులభంగావిత్తవచ్చు 20 పౌనుల విత్తనాలికి 1 ఔన్సు అగ్రోసాన్ చాలు.

### చిలగడ దుంప

మన ఆహార సస్యములలో చిలగడ దుంప ముఖ్యమైనది. ఇదికూరలకు కూడా ఉపయోగకరమే. ఇటీవల వి 1. వి 6, వి 8, వి 12 అను కొత్త రకాలు కనుగొన బడ్డవి. వీటి వల్ల ఎకరా పంట దిగుబడి 25 వేలగడ్డలకు పైగా వుంటుంది. చిలగడ దుంపపైరు నేల నుండి ఆహార పదార్థాలను పీల్చుగా తీసుకుంటుంది. కనుక సత్తువలేని నేలలకు ఎకరాకు 200 పౌనుల అమోనియం సల్ఫేట 150 పౌనుల సూపర్ ఫాస్ఫేటు, 100 పౌనుల మూరియేట్ ఆఫ్ పొటాసు వేసి ఎక్కువ పంట పొందవచ్చు.

### చెరకుతెగులు

అక్టోబరు, నవంబరు నెలల్లో చెరకు పైరుకు పైరెల్లా అను పిండి పురుగు పడి నష్టంచేయవచ్చు. ఎక్కువ ఎరువు వేసిన తోటలలో, నీరు నిలవ వుండే ప్రదేశాలలో ఈ పురుగు వల్లనష్టం అధికం. పిండిపురుగు ఆకుల రసంపీల్చుకొని వాటిని పాలిపోజేస్తుంది. దీనికి 0-25 డిడిటి పిచికారీ చెయ్యాలి. లేదా 5 శాతం బి. హెచ్. సి, చల్లాలి ఉదయంపూట గాలి అంతగా ఉండదు. ఆకులు మంచు చుక్కలతో తడిగా వుంటాయి. అప్పుడు మందుచల్లడం మంచిది. పైరుదిగువ ఆకులను తొలగించి గడలను శుభ్రముగా వుంచాలి.

### నువ్వు పైరు

నువ్వుపైరు వేయడానికిపొలమును మూడుసార్లు బాగాదున్ని గుంటకతోలి పదునుకు తేవాలి. 10 బళ్ళపశువుల పెంటను దుక్కిలోవేసి కలియదున్నాలి ఎకరాకు మూడు లేదా నాలుగు పౌనుల విత్తనం చాలు (వీసె 8 పౌనుల)గొర్రుతో 15 లేక 18 అంగుళాల దూరాన్ని చాళ్ళుగా విత్తాలి. లోతుగా దగ్గరగా విత్తకూడదు, మొక్కకు మొక్కకు 4-6 అం. ల దూరముంటే పైరుపచ్చగాఎదుగుతుంది

### మిరప మొక్కలు

మిరప మొక్కలు పదును సిలుచు భూములలో వర్షాకాలమున అవి పీల్చుకొను తేమతోనే పెరుగగలవు. కాని పదును సిలవని ప్రదేశాలలో నీటికట్టు అవసరం. మిరప తోటలకు నేలలోనే కాక వాతావరణంలో కూడా తేమ ఉండాలి. లేకపోతే ముదుతాకు తెగులు పట్టవచ్చు. మిరప మొక్కలకు నదీజలమువంటి తీయ నీటికంటె చవుకలుగా వుండే నూతి నీరే ప్రశస్తము. అనీటిలో మిరప మొక్కల కవసరమైన పొటాసియం లవణములు హెచ్చుగావుంటాయి. కాపు బాగా పడుతుంది. పాటి నేలలో మిరప మొక్కల కాపు బాగా ఉండడానికి అందలి లవణములే కారణం.

నీరుకట్టి పెంచేతోటలలో నాటిన 4 వారాలకు వాటిమొదళ్ళలో పాటి చౌడు, పొటాసియ గంధకితము లేదా అమోనియ గంధకితము వేయడం మంచిది.

### పొగ పైరు

ఈనెల పొగనారు మళ్ళలో కలుపు మొక్కలు తెగులు తగిలిన మొక్కలు తీసివేయాలి.

పొగాకు వేసే పొలానికి ఈనెలారంభంలో సత్తువచేయడం మొదలు పెట్టాలి. వేసిన ఎరువు మొక్కకు బాగా అందడానికై 6 అం. లలోతున 88 అం. ల ఎడమున చాళ్ళు తీసి వాటిలో ఎరువు వేయాలి. చేతితో చల్లకూడదు. సర్కారు జిల్లాల నేలలకు ఎకరాకు 20 పౌనుల నత్రజని చాలు. ఎరువు వేసిన తరువాతచాళ్ళకు అడ్డంగా పట్టీ తోలి కప్పివేయాలి.

పొగ మొక్కలు ఏపుగా ఎదుగుటకు వాటిని సరైన తరుణంలో నాటాలి. గుంటూరు ప్రాంతాలకు ఈనెల రెండవ వారం గోదావరి ప్రాంతాలకు ఈనెల ఆఖరివారం లేదా వొచ్చేనెల మొదటివారంసరైనకాలం. మొక్కకు మొక్కకు రెండువైపుల 88 అం. ల దూరం వుండేట్టునాటాలి.

చుక్కతెగులు అరికట్టడానికి నాటుటకు ముందు నారు మొక్కల దిగువ ఆకులు సరిగాలేక పోతే వాటిని తీసివేయాలి.

### కొబ్బరి తోటలు

కొబ్బరితోటలలో- ఇసుకనేలలైతే మట్టిత్రవ్వి పల్లములలో పొయ్యాలి. పీకివేయబడ్డ గడ్డిపై కలుపు మొక్కలపై మట్టిపోయడం మంచిది.

వేసవిలో కాయలు వచ్చే గెలలు ఇప్పుడు లేత స్థితిలో వుంటాయి, ఈలేతకాయలు ఒకదానిలో ఒకటి చిక్కుకొని నలగకుండా నుండవలనంటె, ఆకాలంలో రాలి పోకుండా వుండాలంటె గెలలను సక్రమంగా కట్టివెయ్యాలి.

అక్టోబరు నెలలో కొబ్బరితోటలలో టమాటా, క్యాబేజి, కోసు పూవు వంటి చలికాలపు కూరగాయలను వేయవచ్చు. అయితే వాటికి నీటి యేర్పాటు చూచుకోవాలి. మొదట నారుమడిని వేసి నారు పెరిగేలోగా తోటను సిద్ధంచేసుకోవాలి.

### ద్రాక్షతోటలు

ద్రాక్షతోట ఒక పద్ధతిలో పెరిగి మంచికాపు కాయుటకై తీగెను అప్పుడప్పుడు కత్తిరిస్తూ వుండాలి. చలికాలంలో ఒకసారి, వేసవిలో ఒకసారి-చలికాలంలో కత్తిరింపును అక్టోబరు నెల తగింది.

అక్టోబరులో ఈశాన్య ఋతుపవనాలవల్ల కురిసేవర్షాలు వెనకపట్టడంతో ఇంచుమించు మూడు వారాల పాటు నీరుపెట్టడం మానివేయాలి. ఈ కాలంలో ఆకులుపండి క్రమేణా యెండిపోతాయి. అప్పుడు వాటన్నిటిని తొలగించాలి. 3,5 మొగ్గలుగల, లేక 5-6 అ. పొడవుగల కొమ్మల్ని మాత్రంవుంచి మిగిలినవాటిని కత్తిరించేయాలి. అలా కత్తిరించడానికి ముందు బోర్డోమిశ్రమాన్ని తోటంతా 3,4 రోజుల వ్యవధితో రెండుమార్లు బాగా చల్లాలి. కత్తిరించిన మర్నాడు జల్లించిన పశువులదొడ్డి ఎరువు 10 తట్టలు, ఆముదంపిట్టు 6 పౌనులు, ఎముకలపిండి 4 పౌనులు, పొటాసియంసల్ఫేటు 2 పౌనులు, అమోనియంసల్ఫే

## ఆకాశవాణి

### హైదరాబాదు-ఎ

మంగళవారం అక్టోబర్ 3

405.4 మీ (741 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 వసుమతీ దంతాలే: ఖయాల్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 సుగమ్ సంగీత్, 1-15 వసుమతీ దంతాలే:ఖయాల్, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 నగరవాడి, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు- సుగమ్ సంగీత్, 7-30 స్పోర్ట్సు డయరీ, 7-45 రేడియో వార్తా వాహిని, 7-55 విరామ సంగీతము, 8-00 ప్రసంగము(ఉర్దూ), 8-10 విరామ సంగీతము, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతము, 8-30 కె.అణ్ణామలై చెట్టియార్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 వసుమతీ దంతాలే: ఖయాల్, 10-00 డి.ఆర్. పార్వతీకర్ దత్తాత్రేయ: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-బి

49.02 మీ (612) కిలోసై

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 పి. కుప్పుస్వామి: వీణ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కె అణ్ణామలై చెట్టియార్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 నగరవాడి, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు- సుగమ్ సంగీత్, 7-30 స్పోర్ట్సు డయరీ, 7-45 రేడియో వార్తా వాహిని, 7-55 విరామ సంగీతము, 8-00 ప్రసంగము(ఉర్దూ), 8-10 విరామ సంగీతము, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతము, 8-30 కె.అణ్ణామలై చెట్టియార్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 వసుమతీ దంతాలే: ఖయాల్, 10-00 డి.ఆర్. పార్వతీకర్ దత్తాత్రేయ: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 గాగలహుణం: పూర్ణలలిత, 8-15 హైదరాబాదు ఎ వలె, 9-15 నాదస్వరం, 9-30 హరికథ (విజయవాడ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 క్లారినెట్:నిలయ విద్వాంసుడు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రీయసంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 భజనావళి 12-30 కార్మికులకార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం, 1-30 ప్రేమ గీతాలు, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 సాహిత్య నందిని (హైద్రాబాద్ నుండి రిలే), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి రిలే), 8-00 క్లారినెట్:నిలయవిద్వాంసుడు, 8-30 ఉభయ కుశలోపరి-శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-45 ఫిల్మ్‌సంగీతం, 9-00 ఆం-వా, 9-15 సంగీత శిక్షణ పాట, 9-30 హరికథ ములుకుట్ల సదాశివ శాస్త్రి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## రాకపోకలు

ప్రణాళిక శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్నరాత్రి 8-15 గం. లకు బయలుదేరి వెల్లూరు వెళ్ళారు. అక్కడి నుండి మద్రాసు, మదురై వెళ్తారు. వైగై డాం సందర్శించి పిచ్చటూరు, చిత్తూరు, హరిస్లే కొండలు, బెంగుళూరు సర్వటించి 1961 అక్టోబరు 9వ తేదిన సాయంత్రం 5-30 గం. లకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

...—

### అమ్మకంపన్ను సవరణ చట్టం

హైదరాబాదు, అక్టోబరు 1

1961 సం. ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను (రెండవ (సవరణ) చట్టంలోని ఇదివరకే అమలులోకి వచ్చిన సెక్షన్ 1,4-1-5,12,14-3-15-1-,16-2గాక తక్కిన భాగం నేటి నుండి అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.



# ఇండియాలోకెల్లా ఆంధ్రలో పెద్ద టెలిస్కోపు

## ఒక అమెరికన్ కంపెనీ ఛాలెంజిగా నిర్మిస్తున్న అ మో ఘ సా ధ నం

విట్స్‌బర్గ్, పెన్సిల్వేనియా, సెప్టెం 30

హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ తాలూకు నిజామియా అబ్జర్వేటరీకోసము (ఖగోళ పరిశోధనాలయము) ఇక్కడున్న ఫెకర్ కంపెనీ నిర్మిస్తున్న 18 అంగుళాల టెలిస్కోపు వంటిది ఆకంపెనీ ముందెన్నడూ నిర్మించలేదని ఒక అధికారి చెప్పారు.

ఫెకర్ కంపెనీలో ప్రొడక్షన్ల మేనేజరు జోసెఫ్ కల్లా ఈ "టన్నుల సాధనము గురించి ఒక ఇంటర్వ్యూలో ఈ టెలిస్కోపు నిర్మాణము మాకు బ్రహ్మాండమైనఛాలెంజి" అనిఅన్నారు.

ఆసియాఖండంలోఉన్న పెద్ద టెలిస్కోపులలో ఇది ఒకటి. దీని ఖరీదు లక్షడాలర్లు; 200 మంది నిపుణులు ఐదు సంవత్సరాలు పనిచేస్తేనేగాని పూర్తికాని టెలిస్కోపు ఇది. అమెరికా గోధుమ అప్పు విద్యావినిమయ కార్యక్రమాన్ని అనుసరించి ఈటెలిస్కోపు కొనడం వీలయింది.

ఫెకర్ కంపెనీవారు నిజామియా అబ్జర్వేటరీ తాలూకు ఒక మాజీ డైరెక్టరూకలిసిడైనుచేసిన ఈటెలిస్కోపు నక్షత్రాలను ఫొటోతీసే నిమిత్తము వాటినుంచి వచ్చే కాంతుల శక్తులను కొలవడానికి స్పెక్ట్రములనుపరిశీలించడానికి తత్తుల్యమయిన ఇతర పనులకు ఉపయోగించబడుతుంది.

టెలిస్కోపు తాలూకు లెన్సులను అద్దాలను జాగ్రత్త పెడుతూండడానికి కంపెనీవారు 28 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పుగల ఒక గదిని ప్రత్యేకముగా నిర్మించారు. దీనినిసంవత్సరం పొడవునా ఎయిర్ కండిషనింగులో ఉంచుతారు. దీనిలోపల టెంపరేచర్ ఎప్పుడూ 72 ఫారన్‌హైట్ డిగ్రీల చల్లదనంఉంటుంది. అందువల్ల లెన్సులను అరగదీయని పైములలో అవి ఈ గదిలో సరిగా చల్లబడుతూ ఉంటాయి.

టెలిస్కోపు తాలూకు తల్లిచక్రం వ్యాసము పొడవు అయిదడుగులు, దానిచుట్టూ వందలకొలది ఉండే పళ్ళను దేతితో జాగ్రత్తగా కోయవలసిందేగాని యంత్రముతో తయారు చేయడానికి వీలులేదు. ఈ మొత్తము టెలిస్కోపును రెండు కాంక్రీటు గోడలమధ్య అమరుస్తారు.

ఈ టెలిస్కోపు సాధనాలలోకెల్లా లెన్సులను, అద్దాలను అరగదీయడం' వాటికి మెరుగుపెట్టడం మహాచికాకు కలిగించేపని, "తరచు ఈ పనిలో ప్రాణము విసిగిపోతూంటుంది." అని కంపెనీ తాలూకు లెన్సుశాఖ మేనేజరు అన్నాడు. "లెన్సులను, అద్దాలను సరిగా అమర్చి, మొత్తము టెలిస్కోపును నిలబెట్టి చూచినప్పుడుతప్ప అవి సరిగా అరగదీయబడింది లేనిదీ తెలియదు. ఎక్కడైనా పొరబాటు ఉంటే మొత్తము అన్నింటినీ ఊడపీకి, మళ్ళా అరగదీసి, మళ్ళా అమర్చి, మళ్ళా పరీక్ష చేస్తుండాలి. టెలిస్కోపు చక్కగా తయారయ్యేవరకు ఇలాగ ఎన్నిసార్లయినాసరే చేయవలసిందే."

లెన్సులను అరగదీయడం, మెరుగుపెట్టడము మహా విసుగ్గా ఉంటుంది కనుక, ఆపనులు చేసేవారు తమ ఇష్టం ఉన్నప్పుడే పనులకు వస్తారుగాని, వానికి పని గంటలంటూఉండవు; రాత్రి వచ్చినా వస్తారు.

లెన్సులను చక్కగాచేసి అమర్చడానికి రెండు సంవత్సరాలు పట్టింది. లెన్సులను, అద్దాలను తయారు చేసిన గ్లాసు నెదర్‌లెండ్స్ జర్మనీలనుంచి, న్యూయార్కు రాష్ట్రములోని కోర్నింగ్‌గ్లాస్ కంపెనీనుంచివచ్చాయి. లోహపు సాధనాలను ఫెకర్ కంపెనీవారు తయారు చేశారు.

ఫెకర్ కంపెనీ నిపుణులు ఈ టెలిస్కోపు నిర్మాణానికి ఎంత శ్రద్ధ తీసుకొంటున్నారో తెలుసుకోవాలంటే, కంపెనీ తాలూకు ఒక టెక్నిషియన్ ఫ్రాంక్ నాగిమాటలు వినాలి. ఆయన అన్నదిది: "టెలిస్కోపు నిర్మాణానికి మా సమస్త నైపుణ్యాన్ని వినియోగిస్తున్నాము. అమెరికన్ టెక్నిషియనులు ఎంతగొప్ప నిపుణులో వీనిలో తెలిసిపోతుంది. మా నైపుణ్యాన్ని, చాకచాక్యాన్ని భారతీయులుచూడాలని మాకోరిక. మా మట్టుకుమాకు సంతోషముగా ఉండడానికి. భారతీయులు సంతోషపడడానికి మాసమస్త శక్తియుక్తులను వినియోగిస్తున్నాము."

అమెరికాలో టెలిస్కోపులు తయారుచేసే పెద్దకంపెనీలలో ఫెకర్ కంపెనీ ఒకటి. ఇంచుమించు ప్రతి అమెరికన్ యూనివర్సిటీ అబ్జర్వేటరీలోను ఈకంపెనీ నిర్మించిన టెలిస్కోపులున్నాయి. కెనడా లాటిన్ అమెరికన్ దేశాలు, రష్యాలలో ఈకంపెనీ నిర్మించిన టెలిస్కోపులున్నాయి.

ఉపగ్రహాలగతి చూడగలిగే టెలిస్కోపులను నిర్మించిన అమెరికన్ కంపెనీలలో ఇదే మొదటిది. అటువంటి టెలిస్కోపును ఇది ఎనిమిది సంవత్సరాల క్రింట ఖగోళ శాస్త్రవేత్త క్లైడ్ టాంబాగ్ డిజైను ప్రకారము తయారుచేసింది. ఆయన ఫ్లూటోగ్రహాన్ని కనిపెట్టినశాస్త్రవేత్త ఫెకర్ కంపెనివారు యారు చేసిన అటువంటి టెలిస్కోపులను ఈ నాడు టెక్సాస్ నగరంలో ఉపగ్రహాలు, రాకెట్లు మొదలైనవాటి గమనాన్ని చూడడానికి వాడుతున్నారు. ఈ కంపెనీ సాధనాలు ఎంత ప్రసిద్ధి గాంచినవి? లెన్సుల మంచితనాన్ని కనిపెట్టే సాధనాలు తయారుచేసి ఇవ్వవలసిందని అమెరికన్ ప్రభుత్వ నిర్ణాయకశాఖవారు అడిగారు.

ఫెకర్ కంపెనీవారు ఇండియా కోసం మొట్టమొదట నిర్మించిన 15 అంగుళాల టెలిస్కోపును 1959 లో ఉత్తర ప్రదేశ్ అబ్జర్వేటరీలో నెలకొల్పారు.

నిజామియా టెలిస్కోపు 1962 ఫిబ్రవరి మార్చి నెలల్లో అందజేయబడుతుంది. దానిని నెలకొల్పడానికి ఇద్దరు అమెరికన్ టెక్నిషియన్లు కూడా ఇండియాకు వస్తారు.

—...

### అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం

బియోపాల్డువిల్లి, సెప్టెం 30

కాంగో కేంద్ర ప్రభుత్వము అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించినటుల నేడు అధికారికముగా ప్రకటింపబడింది.


ది హిందుస్తాన్ ఐడియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

(1935 సం॥ లో ఇండియాలో స్థాపితం)

రిజిస్టర్డ్ ఆఫీసు:

(హెడ్ ఆఫీసు)

ఆంధ్ర బ్యాంక్ బిల్డింగ్,

పోస్టుబాక్సు నెం. 144, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.

### వాటాదార్లకు నోటీసు

హైద్రాబాద్, సుల్తాన్‌బజార్‌లోగల ఆంధ్ర బ్యాంక్ భవనములో కంపెనీయొక్క రిజిస్టర్డ్ కార్యాలయమందు 1961 సం॥ అక్టోబర్ 28 వ తేది (గురువారము) సా॥ 4-30 గంటలకు కంపెనీయొక్క అసాధారణ సర్వసభ్య సమావేశము జరుగునని ఇందుమూలముగా నోటీసు యివ్వబడుచున్నది. ఈ సమావేశమందు దిగువ నుదాహరించిన ప్రత్యేక మరియు సామాన్య తీర్మానములను చర్చించి అవసరమైనచో సవరణతోగాని లేక సవరణ లేకుండాగాని అంగీకరించుట.

1. ప్రత్యేక తీర్మానముగా ప్రతిపాదన.

1. ఈ కంపెనీ మరియు హైద్రాబాద్ యునైటెడ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్., మధ్యన తయారుచేయబడియున్న 29-8-1961 వ తేదీ అగ్రిమెంటు మరియు యీ సమావేశమునకు యివ్వబడి యున్నట్టి దీ. మరియు పై అగ్రిమెంటులో పేర్కొనబడియున్న ప్రకారము యీ కంపెనీతో హైద్రాబాద్ యునైటెడ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్., నుకలుపుటకు లీనీకరణ పథకము ఇందుమూలమున అంగీకరించ బడినదని తీర్మానించనైనది.

2. ప్రత్యేక తీర్మానముగా ప్రతిపాదన:

2. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అంగీకారము లేక కోరిన ప్రకారము పైన పేర్కొనబడిన లీనీకరణ పథకములో యేమైనా మార్పులున్నయెడల యీ కంపెనీ తరపున సమ్మతి లేక అంగీకారమునకు కంపెనీ డైరెక్టర్ల బోర్డుకు అధికార మివ్వబడినది. మరియు పైన పేర్కొనబడిన ప్రకారం అగ్రిమెంటును ప్రవేశపెట్టుటలో అవసరమైన అన్ని చర్యలు గైకొనుట మరియు లీనీకరణ పథకములో అవసరమైన మార్పులు చేయుటకు డైరెక్టర్ల బోర్డుకు అధికారము గలదని ఇందుమూలమున తీర్మానించనైనది.

3. ప్రత్యేక తీర్మానముగా ప్రతిపాదన:

3. కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్‌యొక్క అమలులోనున్న 77వ ఆర్టికల్ నెంబరు 77 ఎ, గా సవరించ బడినది. మరియు దిగువ 77 బి. ఆర్టికల్ ప్రచురించ బడినది.

"కంపెనీ పెట్టుబడిలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము కలిగియున్న 4500వాటాలను తమ స్వంతఅకౌంటుగావుంచుటకు పరిశీలించబడుట, ఇద్దరు సీనియర్ అధికార్లను కంపెనీకి ప్రభుత్వ డైరెక్టర్లుగా నామినేట్ చేయుటకు ప్రభుత్వము హక్కు కలిగియుండుట మరియు అట్టి డైరెక్టర్లు తమస్థానే ఇతరుల నామినేట్ చేయుట. ప్రభుత్వ డైరెక్టర్లకు గడువు పూర్తయిన తరువాత రిటైరగుట లేక యోగ్యత వాటాలు కలిగియుండుట అవసరములేదు.

4. సాధారణ తీర్మానముగా ప్రతిపాదన:

4. పెట్టుబడి యివ్వబడు కంట్రోలర్ మంజూరీబట్టి కంపెనీ అధికారము పొందిన పెట్టుబడిని, ప్రతి వాటా రు. 25/- ల 40,000 చెల్లించబడిన వాటాల మొత్తము రు. 10,00,000 నుండి ప్రతి వాటా రు. 25/- ల 60,000 చెల్లించబడిన వాటాల మొత్తము రు. 15,00,000 హెచ్చించుటకు తీర్మానించనైనది.

పైన పేర్కొనబడిన పథకమును ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టువే అంగీకరించి ఖాయపరుచుటనుబట్టి లీనీకరణ యేర్పాటు పథకముయొక్క నిబంధనల ప్రకారము కంపెనీ పెట్టుబడిలో హెచ్చింపబడిన ప్రతివాటా రు. 25/- ల 23,158 వాటాల పెట్టుబడిన ఇప్పుడు యివ్వబడిన హైద్రాబాద్ యునైటెడ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ పెట్టుబడిలోని వాటాదార్లకు నగదుకాకుండా పరిశీలించి పూర్తిగా చెల్లించినట్లు అప్పుగా కేటాయించ బడును. మరియు ఈ కంపెనీ పెట్టుబడిలో ప్రస్తుతం వాటాదార్లుగా యున్నవారికి పైన పేర్కొనబడిన వాటాలు యిచ్చుటకు వీలు లేదని తీర్మానించనైనది.

హైద్రాబాద్ 30-9-61

బోర్డు అనుమతిన

(సం) ఎస్. రామాచార్

జనరల్ మేనేజర్.

గమనిక: ఏ సభ్యుడయిన సమావేశమునకు హాజరయి వోటు చేయవచ్చును లేదా తమ తరపున ప్రాక్సీని నియమించుకోవచ్చును. అట్టి ప్రాక్సీసభ్యుడయి వుండనవసరములేదు.

లీనీకరణఏర్పాట్లపథకంతో మెసర్స్ నటరాజఅయ్యర్ అండ్ కంపెనీ రిపోర్టుకాపీని [illegible] ఉచితమైనది. ఒరిజినల్ [illegible] కంపెనీ [illegible] కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును.

అసాధారణ సర్వసభ్యసమావేశపు నోటీసు వెంట వివరణాత్మకమైన నోటును వాటాదార్లందరికి పంపించనైనది.



8వ సంయుక్త వారం

శ్రీ సారథి స్టూడియోస్ వారి:

కలసివుంటే కలదు సుఖం

దర్శకత్వం: తాపీచాణక్య.

: తారాగణం :

ఎన్. టి. రామారావు, సావిత్రి. రంగారావు, రేలంగి, సూర్యకాంతం.

కమల్ హైద్రాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్

ఆటలు: 2-00, 6-00 మరియు 9-30 గం॥

—నవయుగ విడుదల.



10 వ సంయుక్త వారం!

విశాల్ ప్రొడక్షన్స్ వరలక్ష్మీ వ్రతం (తెలుగు)

డా॥ కాంతారావు, కృష్ణకుమారి.

రమేశ్వర్- మిర్జాలగూడ

ఆటలు: 3-00, 6-00, 9-30.

2 వ వారం: ప్రభాత్ నిజామాబాద్. | తీరందాజ్ కరీంనగర్.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.



జనసామాన్యమునకైన రేడియో...

నమ్మలేనంత సరసమైన ధరలో, ఖరీదైన రేడియోల విశేషాంశములు కలది

క్రొత్త నేషనల్ ఎక్కో

జనతా

ధర రు. 125 మాత్రమే, పన్నులు అదనము

క్రొత్త నేషనల్-ఎక్కో 'జనతా' రేడియో జి.ఆర్.ఎ. కంపెనీవారు వారి రజతోత్సవ సంవత్సరములో జాతికి సమర్పిస్తున్న కానుక—ఎంతో సరసమైన ధరలో ఒక ఘనమైన రేడియో!

* మీరు చిరకాలముగా ఎదురుచూస్తున్న రేడియో యిదే! తలమానికమువంటి నేషనల్-ఎక్కో 'జనతా' యొక్క ధర ఎంత తక్కువ అంటే, యింక రేడియో ఖరీదైన విలాస వస్తువనే రోజులు పోయేయి!
* నేషనల్-ఎక్కో 'జనతా' రేడియోరయే నిర్వహణ ఖర్చు లెక్కలోకి రాదు! అది దాదాపు 24 వాట్టుల విద్యుచ్ఛక్తిని మాత్రమే తీసుకొంటుంది. ఇది 230-వోల్టుల కరెంటుమీద పనిచేసే ప్రపంచములోని ఏ యితర రేడియో తీసుకొనే విద్యుచ్ఛక్తికంటె తక్కువ! ఈ అంశము దానికిగల ప్రత్యేకమైన 8 విధములుగా పనిచేసే సర్క్యూటుయొక్క ఫలితము (పేటెంటుకోసము దరఖాస్తు పెట్టబడినది).
* నేషనల్-ఎక్కో రేడియోలు అన్నిటివలె నేషనల్-ఎక్కో 'జనతా'కూడ పూర్తిగా 'మాన్‌సూనైజ్' చేయబడినది – ఒక సంవత్సరము గ్యారంటీకలది.
* మీ నేషనల్-ఎక్కో రేడియో డీలరును దానిని ఉచితముగా పెట్టమని వినండి. మీకు ఈ రేడియో రప్పకుండా దొరకేలా నేడే వానితో మీ ఆర్డరును రిజిస్టరు చేయించుకోండి!

మోడలు యు-756: ఎసి/డిసి సెట్. 2 బ్యాండులు, షార్ట్‌వేవ్ మరియు మీడియమ్ వేవ్. 5" 'హై-క్లాస్' లౌడ్‌స్పీకరు. ఇప్పటివరకు ఖరీదైన రేడియోలలోమాత్రమే కనపడే ఆధునిక అంశములు. అందమైన మహూన్ రంగు క్యాబినెట్.

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్

బొంబాయి • కలకత్తా • మద్రాసు • ఢిల్లీ • పాట్నా

బెంగుళూరు • సికింద్రాబాద్.

JWT-GRA 2820

ఎక్స్‌క్లుసీవ్ డీలర్:

B. A. P. కాళిదాస్ రేడియోస్- సుల్తాన్‌బజార్ ఫోన్: 4594 హైద్రాబాద్. కాళిదాస్ బి. పురోహిత్- రాష్ట్రపతిరోడ్, ఫోన్: 74892 సికింద్రాబాద్.



### సెంట్రల్ రైల్వే టెండర్

దిగువ నుదాహరించిన బోట్-పబ్లిసిటీల పనికిగాను చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, బొంబాయి వి. టి. వారు 31-10-1961 సా॥ 15-00 వరకు అందునట్లు సీల్డుటెండర్లు కోరుచున్నారు.

| బోట్ పబ్లిసిటీ పేరు. | సర్వింగ్ స్టేషన్ | తెరువబడే బోట్ పబ్లిసిటీ ట్రాఫిక్ |
|---|---|---|
| సిద్దిపేట | జనగాం | గుడ్స్ |
| నీర్ సిల్లా | కామారెడ్డి | గుడ్స్ |
| జగిత్యాల | పెద్దపల్లి | గుడ్స్ |
| బీర్ | జాల్నా | గుడ్స్ అండ్ పార్సిల్స్ |
| చెన్నూర్ | మంచిర్యాల | గుడ్స్ అండ్ పార్సిల్స్ |

టెండర్లు పరిశీలించుటకుగల నిబంధనలతో నిర్ణీత టెండరు ఫారములు మరియు గెలుపొందిన టెండరు దారుచే అగ్రిమెంటు ప్రవేశమునకు గల ఫారములు డివిజనల్ సూపరింటెండెంట్ కార్యాలయం, సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌నుండి సెట్టుకు రు. 2/- (వాపసు యివ్వబడవు) చెల్లించి 16-10-1961 సా॥ 15-00 గం. వరకు పొందవచ్చును.

టెండర్లు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయం సెంట్రల్ రైల్వే, బొంబాయి- వి. టి. తో 31-10-1961 సా॥ 15-30 గం. తెరువబడును. టెండరుదార్లు లేక వారి ప్రతినిధులు హాజరుకావచ్చును.



### ప్రకటన

ప్రస్తుతం మింట్ కంపౌండులో నున్న ఎలక్ట్రిసిటీ రెవెన్యూఆఫీసు, విద్యుచ్ఛక్తి వినిమయదార్ల సౌకర్యార్థమై ఇసామియాబజారు (రెసిడెన్సీ వద్ద) కు మార్చబడినదని జి. హెచ్. జె. కె. సర్కిల్లతో కూడిన హైద్రాబాదు నగర ఎలక్ట్రిసిటీ రెవెన్యూయూనిట్ 11 వినిమయదార్ల సమాచారార్థమై ప్రకటన చేయడమవుతున్నది. ఈ కార్యాలయం కొత్తఆవరణలో 1961 అక్టోబరు 8 వ తేదినుంచి పనిచేయ నారంభిస్తుంది. కాబట్టి ఎలక్ట్రిసిటీ బిల్లుల చెల్లింపు మొదలైన వాటివిషయంలో జరిపే ఉత్తరప్రత్యుత్తరాలను, డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్, ఇ. ఆర్. ఓ. 11 ఎ. పి ఎస్. ఇ. బి॥ 4. జి, 496-499, ఇసామియాబజారు, హైద్రాబాదు చిరునామాకు వ్రాయవలెను.

(సం.) సూపరింటెండింగ్ ఇంజనీర్, (OPR)

సర్కిల్, తెలంగాణా, హైద్రాబాదు.

సుందర్ అండ్ కం.
రబ్బరుముద్రలు
కాపీబస్తాండ్
సుల్తాన్‌బజార్, హై.ఆ.ప్ర.
Sundaram Sultan Bazar Hyd. A.P.
జిల్లాలఆర్డర్లు.పిపిపి.ద్వారా

నేడే చూడండి!
నవకేతన్స్
హమ్ దోనో

తా: దేవానంద్, నందా, దేవానంద్, సాధన, లలితాపావర్, జాగిర్దార్, రషీద్‌ఖాన్, లీలాచట్నీస్.
బిబిర్టీ బిషర్‌బాగ్. ప్రకాష్ మంగల్‌హాట్.
నేడు 4 ఆటలు: 2-30, 3-30, 6-30, 9-30.
అజంతా- సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
హెచ్చు తరగతులకు ఉ॥ 11-00 గం॥ నుండి 1-00 గం. వరకు మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.


బొగ్గు బగిలుకట్టి సప్లయ్ చేసే యంత్రం

లండన్, సెప్టెంబర్ 30

బొగ్గును, పొగబాన ఇంధనమునూ ముందుగా బంగిలోకట్టి కొనుగోలుదార్లు అడుగగానే సప్లయ్ చేసేయంత్రమును మాంచెస్టర్‌లోని ఒక సంస్థ తయారుచేసినది. మొదటి యంత్రమును స్కాట్లండ్ బొగ్గుసప్లయ్‌మండలికి పంపించుచున్నారు.


నేడు ఉదయం 11-00 గం.
ప్రత్యేక ఆట.
అక్టోబర్ 8 నుండి 5 వరకు
మ॥ 2.00 గం. ప్రత్యేక ఆటలు
భలే రాముడు
(తెలుగు)
తా॥ నాగేశ్వరావు, సావిత్రి, రేలంగి, గిరిజ.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

నేడు
ఉ॥ 11-00 గం.
ప్రత్యేక ఆటలు.
మనోరమ
(తెలుగు)
తా: కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, చలం, సూర్యకాంతం.
ప్రభాత్-హైద్రాబాద్.


వ్యవసాయ విజ్ఞానం:

# చెఱకు పైరుకు వచ్చు 'కొరడా మశి' తెగులు

మీ చెరకు పైరులో మొక్కలు పెరగకుండా గిడచబారిపోయి, ఆ మొక్కల నుండి కొరడా లాంటి చుట్టలు బయటపడిన, ఆ మొక్కలకు "కొరడామశి తెగులు" తగిలిందని తెలిసికోవలసి వుంటుంది.

మొదటిదశలో ఈ కొరడాపైన తెల్లటి వెండిలా మెరిసేటి పొర ఒకటి కప్పి వుంటుంది. ఆ తర్వాత ఈ పొర చినిగిపోగా, లోపలినుండి నల్లటి మశి లాంటి పదార్థం బయట పడుతుంది. కొన్ని వందల లక్షల రోగబీజముల సముదాయమే యీ నల్లటి మశి. ఈ రోగ బీజములు గాలికి విడిపోయి బయటపడి ఆ రోగ్యంగా బ్రతికే మొక్కల కంటుకుంటాయి. ఈ విధంగా పైరంతా తెగులు వ్యాపిస్తుంది. చెరకు పైరు యావత్తూ ఈ తెగులు వాతపడిన వచ్చేది నష్టమేగాని లాభం కాదు గదా?

మీ చెరకు పైరులో యిలాంటి కొరడాలున్న మొక్కలు కన్పించిన వెంటనే వాటి నన్నిటినీ కుదుళ్ళతో సహా పీకించి తగులబెట్టించాలి. ఇలాంటి చెరకు తోటనుండి రెండో సంవత్సరం పంట తీసికోరాదు. అంటే కార్చితోట పెంచరాదు.

ఆ తర్వాత మీరువేసే చెరకు తోటలో, ఈ తెగులు తగలని చెరకు పైరు నుండి తెచ్చిన విత్తనపు కోక్కలనే నాటండి!

కోయంబత్తూరు 527, 285, 385, 449, 370 అను చెరకు రకాలు ఈ తెగులును తట్టుకుంటాయి. కాబట్టి సాధ్యమైనంతవరకు ఈ రకాలలో మీకు సరిపడిన వాటిని నాటుట మంచిది.

చెఱకు పైరుకు నత్రజనిని ఇచ్చే ఎరువుల ఉపయోగం

గత అయిదు సంవత్సరముల నుండి చెరకు పైరుకు రకరకాల మోతాదుల్లో నత్రజనినిచ్చే ఎరువులను, రసాయనికపు పెరువులను వేసి ప్రయోగాలు చేశారు. వీటి మూలకంగా చెరకు దిగుబడులను తేలికగా, ఎక్కువగా సాధించవచ్చునని తెయలి వచ్చింది.

1958-59 సంవత్సరపు పంటకాలంలో రైతులపొలాలలోజరిపిన ప్రయోగాల ఫలితంగా, అదనంగా నత్రజనిని చెరకు పైరుకు అందజేసినపుడు, ఎకరాకు 12.9 (మద్రాసు) శాతం నుండి 31.8 శాతం (బీహారు) వరకు అదనపు దిగుబడులు లభించినవి.

చెరకు పైరుకు అవసరమైన ఆహార పదార్థాలలో నత్రజని చాలముఖ్యమైనది. ఉత్తర భారతదేశంలో చెరకు పంటకు ఎకరాకు 120 నుండి 150 పౌనుల చొప్పునను, దక్షిణ (ద్వీపకల్ప) భారత దేశమందు 250 నుండి 350 పౌనుల నత్రజనిని వేయవచ్చునని ఈ పరిశోధనా ఫలితాల ఆధారంగా వ్యవసాయ శాఖవారు సలహా యిస్తున్నారు. అయితే నత్రజనిని చెరకు పైరుకు రెండు రూపాలలో అందించవలసి వుంటుంది. సేంద్రియపు పెరువులు లేక అంగారపుపెరువులు (పచ్చి ఆకు ఎరువు, పశువులఎరువు, కంపోస్టు ఎరువు, "మోలాసస్" అని పిలువబడు చెరకు మడ్డి మొదలగునవి) అలాగే అనంగారికపు పెరువులు లేక రసాయనికపుపెరువుల (అమ్మోనియంసల్ఫేటు యూరియా, అమ్మోనియం సల్ఫేటు నైట్రేటు, కాల్సియం అమ్మోనియం నైట్రేటు) ద్వారా, యీ నత్రజనిని అందజేయవలసి వుంటుంది.

ఉత్తర భారతదేశంలో అయిన; సేంద్రియపు పెరువులను, రసాయనికపు పెరువులను 1:1 నిష్పత్తిలో వేయవలసి యుండును. దక్షిణ భారతంలో అయిన 2:1 నిష్పత్తిలో వేయవలసి వుంటుంది.

రసాయనికపు పెరువులను విడిగా వేయవచ్చును. పొలాన్నితయారుచేసేటప్పుడు గానీ, లేక విత్తనపు కోక్కలను నాటేటపుడుగానీ వేయవచ్చును. అటులనే అంగారపు పెరువులతో పాటుకూడ వేయవచ్చును.

అలాగే, చెరకు మొక్కలు మోసులు తొడిగేటపుడు; సాలు మట్టిని తీసి మొక్కల మొదళ్లపైకి ఎగదోసేటపుడు కూడా రసాయనికపు పెరువులను వేయవచ్చును.

నత్రజనినిచ్చే రసాయనికపు పెరువులను పొలమంతా చేతితో వెదజల్లవచ్చును. లేదా నాగలిచాలు వెంట గొట్టముద్వారా వేయవచ్చును. లేదా పైరుకు నీరు పెట్టేటపుడు, గండి మొగను రసాయనికపు పెరువును నీటిలో కలిపిన, పైరు కంతటికీ అందుతుంది.

...—

జొన్నకంకిపై నల్లజాతి పురుగుల నివారణకు బి. హెచ్, సి. పొడి

మీ జొన్నపైరు పూతకువచ్చే సమయంలో మీదగ్గర 10 శాతం బిహెచ్‌సి మందుపొడి సిద్ధంగా వుండాలి. ఈ సమయంలోనేజొన్నకంకులనునల్లజాతి పురుగులు పట్టి నష్టం కలగ జేస్తాయి. పాలుపోసుకుంటూన్న గింజలలోని పాలనుఇవి పూర్తిగాజుర్రుకుంటాయి. అపుడు, కంకులలోని గింజలు ఒకటి కూడా మనకు దక్కదు.

10 శాతం బిహెచ్‌సి మందుపొడిని కంకులపై చల్లి ఈపురుగులను నాశనం చేయవచ్చును. ఎకరాకు 25 పౌనుల మందు సరిపోతుంది. మందును చల్లడానికి వ్యవసాయశాఖ వారి దగ్గర లభ్యమయ్యే "డస్టరు" అను పనిముట్టును ఉపయోగించ వచ్చును. ఒకవేళ "డస్టరు" దొరకనిచో, పలుచటి గుడ్డతో తయారుచేసిన సంచిని వుపయోగించవచ్చును. ఈగుడ్డ సంచిలో మందు పొడిని పోసి, దానినొక కర్ర చివరను కట్టి, కంకులపైన విదిలించిన మందు కొద్దికొద్దిగా కంకులపై రాలును.

రాగిపైరుపై 'అఫిడ్', 'జాసిడ్' పురుగులు నివారణ మార్గం

రాగిపైరు (తైదు, చోడి) పండించే రైతులందరకు "అఫిడ్సు", "జాసిడ్సు" అనే పురుగులు సుపరిచితాలు. ఇవి రాగి పైరును పట్టి నాశనం చేస్తాయి. రాగి మొక్కల మొదళ్ళదగ్గర చీమలు గనుక కన్పిస్తే, ఆ మొక్కలను "కఫిడ్సు" పురుగులు పట్టి నష్టంచేస్తున్నట్లు తేలికగా గుర్తింపవచ్చు. ఈ పురుగులు పట్టిన రాగి మొక్క నొకదాన్ని గనుక పీకి చూస్తే, దాని వేళ్లను అనేక "ఎఫిడ్లు" నట్టివున్నట్లు చూడవచ్చును.

"అఫిడ్" పురుగులను నాశనం చేయటానికి, ఆ మొక్కలను మొదళ్ళ చుట్టూ, నేలమీద పదిశాతం బిహెచ్‌సి మందు పొడిని చల్లాలి. ఆ తరువాత మందును నేలలో పూర్తిగా కలిపేయాలి. ఎకరాకు 20నుండి 25పౌనుల మందు సరిపోతుంది. దీనికి బదులు రాగి పైరుకు నీరు పెట్టేటపుడు, ఆ నీటిలో "క్రూడాయిలు ఎమల్షను" కలిపిన, పొలమంతా పాకిపోతుంది. ఈ మందుకు అఫిడు, పురుగులు చచ్చిపోతాయి.

ఇక "జాసిడు" పురుగులు దోమల్లాగా ఎగురుతూ ఆకుల మీద ముసురుతూ ఉంటాయి. ఇవి ఆకులలోని రసాన్ని పీల్చుకుంటాయి.

జాసిడు పురుగుల నివారణకు, అయిదు లేక పదిశాతం డిడిటి పొడిని, ఎకరాకు 20 పౌనుల చొప్పున పైరుపై చల్లాలి.

—...

## నగరంలో జాతీయ పారిశుద్ధ్య కార్యక్రమం

గాంధీ జయంతి సందర్భంలో యేర్పాటు

హైద్రాబాద్, సెప్టెంబరు 30

వచ్చేనెల 2న నిర్వహించబడేగాంధీ జయంతి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వము సూచించినప్రకారం నగరంలో ఆరోజు ఉదయం 8 గంటలకు జాతీయ పారిశుద్ధ్య దినోత్సవం జరుపుటకు హైద్రాబాదుమున్సిపల్ కార్పొరేషన్ నిశ్చయించింది.

ఈ పారిశుద్ధ్య కార్యక్రమములో మేయరుకార్పొరేషన్‌సభ్యులుపాల్గొంటారు. వారు కిండీబస్తీలోను చిలకలగూడాలోని మురికివాడలోను యీ కార్యక్రమాన్ని ఉపక్రమింప చేస్తారు. మేయరు ప్రభృతులు పారిశుద్ధ్య నిబ్బందితోకలసి ఆ ప్రాంతాలను శుభ్రం చేయటం జరుగుతుంది. ఈ ఉద్యమం మరికొన్నాళ్ళపాటు నిర్వహించబడుతుందని తెలుస్తున్నది

2వతేది సాయంత్రం చిలకలగూడాలోని గాంధీవిగ్రహంవద్ద పౌరఆరోగ్య శాఖ ఆధ్వర్యాన ఆరోగ్య పారిశుద్ధ్య విషయాలను వివరించే ఫిలింప్రదర్శనము యేర్పాటు చేయబడుతుంది. ఆ రోజు సాయంత్రము జరిగే కార్యక్రమాన్ని పబ్లికు హెల్తు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ యిజనీరు నిర్వహిస్తారు.

—

## జవహర్‌నగర్ లేబర్ కాలనీలో నీటి కొరత

హైద్రాబాదు, అక్టో 1

జవహర్‌నగర్ లేబర్ కాలనీలో గత 4 రోజులుగా యేర్పడ్డ నీటి కర్మొనైవరిలో రాష్ట్రీ మరియు అంతర్జాతీయ బహుమతి పొందిన వారు సమర్పించుచున్నారు.

కృష్ణన్ ఛోప్రా వారి:

# చార్ దివారి

నూతన వధూవరుల యొక్క అవినూత్న కథావస్తువు.

తా: నందా, శశికపూర్, మన్‌మోహన్ కృష్ణన్, లీలా ఛట్నీస్, సులోచన, నూతన తారా సీనా.

దర్శకత్వం కిషన్ ఛోప్రా — సంగీతం సలీల్ చౌదరి

లిరిక్స్:- శైలేంద్ర.

6-10-61
మ॥ 2-30 విడుదల
జమ్‌ఖుడ్ మహల్
హైద్రాబాద్, (ఎయిర్ కండిషన్డ్)
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—జన చిత్రా విడుదల.


4 వ సంయుక్త వారం!
పద్మినీ పిక్చర్సు మహత్తర చారిత్రాత్మక చిత్రం
రాణి చెన్నమ్మ
(తెలుగు)

తా॥ సరోజాదేవి, ఎమ్ వి. రాజ్యము, డి. మాధవరావు, నరసింహరాజు,
దర్శకత్వం: బి. ఆర్. పంతులు.
అశోక్ - హైద్రాబాద్.
మనోహర్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
మార్కండేయ- వరంగల్
—జగత్ పిక్చర్స్ విడుదల.

16 వ వారం

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి (బి.ఎస్.సి.ఆనర్స్)
సంగీతం: పెండ్యాల.
సాగర్ - హైద్రాబాద్.
2-15, 6-00, 9-30 గం॥
అలంకార్ - సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-15, 9-30 గం॥
రామా వరంగల్. మోహన్ నిజామాబాద్.
—విజయ విడుదల.

నేడే చూడండి! నేడే చూడండి!
ఎమ్. ఎస్. ఎమ్. మూవీస్
కొరడా వీరుడు
తా॥ జానకి, వీరప్ప, టి. ఎస్. బాలయ్య.
రాజేశ్వర్ సికింద్రాబాద్ — రాహత్ ముషీరాబాద్ — రీగల్ ఖైరతాబాద్ — లక్ష్మి వరంగల్
ఆటలు: 3-00, 6-30, 9-30 గం॥
—వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

1961 అక్టోబరు 5 నుండి ప్రారంభం
సిసిల్ బి. డి మిల్స్:
శామ్‌సన్ & డెలిల్హా
తా: విక్టర్ మాచ్యూర్, హెడిలామార్.
ప్లాజా సినిమా- సికింద్రాబాద్.
[Sereen]

గాంధీజీ జన్మదిన సందర్భమున వారి పవిత్రమైన ప్రార్థన "రామ్‌ధున్"
తిరిగి జ్ఞాపకము చేసుకొందము.
"రఘుపతి రాఘవ రాజారాం పతిత పావన సీతారాం ఈశ్వర్ అల్లా తేరేనాం సబ్‌కో సన్మతి దేభగ్‌వాన్"
గాంధీజీ పవిత్రమైన రామాయణము మరియు రామనామమునే ఎల్లప్పుడు జపించు చుండెడివారు కనుక వారి అడుగుజాడలలో మనము కూడా రామస్మరణ చేసుకొని తరించెదము.

సంపూర్ణ రామాయణం
గేవాకలర్‌లో బసంత్‌వాడియా బ్రదర్స్‌చే తయారుచేయబడినది.
బసంత్ - హైద్రాబాద్ ఫోన్: 34472
చిత్రా - సికింద్రాబాద్ ఫోన్: 72242
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.
—చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

6-10-1961 శుక్రవారం గొప్ప విడుదల
బాలాజీ ఫిలిమ్స్
యోధానయోధులు
(తెలుగు)

తా: ఎస్. వరలక్ష్మి, రాజా, పి. ఎస్. వీరప్ప, ఎస్. ఎస్. రాజేంద్రన్, కమలాలక్ష్మణ్.
రీగల్ ఖైరతాబాద్. & రాహత్‌మహల్ ముషీరాబాద్.
మనోహర్- సికింద్రాబాద్.
—వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

5-10-61 గురువారం మ॥ 2-30 గం॥ ప్రారంభం

REVATHI
ప్యాలెస్-హైద్రాబాదు. రాజేశ్వర్ -సికింద్రాబాదు. రామా-వరంగల్.


Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golconda Publication Ltd. at the Golconda Printing Press, Hyderabad A. P.